

రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా సంస్థ,
తెలంగాణ, హైదరాబాదు


తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

పరిసరాల విజ్ఞానం

FREE

# మనం-మన పరిసరాలు

## మూడో తరగతి



తెలంగాణ ప్రభుత్వ ప్రచురణ,
హైదరాబాదు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

SCERT TELANGANA

# ఈ చిత్రాలున్న చోట కింద సూచించిన విధంగా చేయాలి



మీ టీచర్ చెప్పేది
వినండి - ఆలోచించండి, చెప్పండి



జట్టు పని



మీరు ఒక్కరే చేసే పని



విషయావగాహన



బొమ్మలు గీసి రంగులు వేయడం



సమాచార నైపుణ్యాలు - ప్రాజెక్టు పని



ప్రశంస



ప్రశ్నించండి



చేసి చూపండి - చెప్పండి



నేనివి చేయగలనా?

# నేను కోరుకుంటున్న మార్పు నాతోనే వస్తుంది

1. ఎల్లప్పుడూ నాతో ఒక చేతిసంచీని తీసుకువెళతాను. షాపులో ఇచ్చే పాలిథీన్ కవర్లు వద్దని చెబుతాను!
2. పంపు (కుళాయి / నల్లా) నుంచి నేరుగా నీళ్లను వాడకుండా అవసరం మేరకు పాత్రల్లో పట్టుకుని వాడతాను! నీటి వృథాను నియంత్రిస్తాను!
3. విద్యుత్తును ఆదాచేసి, నెలనెలా కరెంటు బిల్లులఖర్చును తగ్గిస్తాను! కాలుష్యాన్ని నియంత్రిస్తాను!
4. చెక్కవస్తువులను వాడటంతోపాటు, చెట్లను నేను పెంచుతాను!
   ఇంటి లోపలా చుట్టూ బయటా మొక్కలను నేను నాటుతాను, నాటిస్తాను, వాటిని కాపాడతాను.
5. తడి, పొడి వ్యర్థ పదార్థాలను (చెత్తను) రెండుగా వేరు చేస్తాను - చెత్తను సేకరించే వ్యక్తికి నేరుగా నేను అందిస్తాను.
6. పాత వస్తువులను సేకరించి లేదా ఇంట్లోని పాతవస్తువుల్ని అవసరమైనవాళ్లకు ఇస్తాను.
7. అనవసరపు ప్రయాణాలు తగ్గిస్తాను. అవకాశం ఉన్నప్పుడల్లా నలుగురితో కలిసి ప్రయాణిస్తాను. సామాజిక రవాణా సౌకర్యాలను సాధ్యమైనంత ఎక్కువగా వినియోగిస్తాను.
8. సూర్యకాంతిని పగలంతా ఉపయోగించి కరెంటు వాడకం వీలైనంతగా తగ్గిస్తాను.
9. కంప్యూటర్‌లో టిక్కెట్ బుకింగ్, ఈ-సేవలో బిల్లుల చెల్లింపు ద్వారా రోడ్లపై రద్దీని, ఇంధన వ్యయాన్ని, వాయు కాలుష్యాన్ని నియంత్రిస్తాను.
10. నేను అవసరమున్నంతనే ఆహారాన్ని వడ్డించుకొని తింటాను. వృథా చేయను.

పచ్చని జీవన శైలికి ఈ పది సూత్రాలు ... పదిమందికీ నేను పంచి, కనీసం ముగ్గురు వ్యక్తులు నాలాగ పాటించేలా కృషిచేస్తాను.



**పచ్చని చెట్లు - ప్రగతికి మెట్లు.**
**చెట్లను నాటుదాం - చెట్లను కాపాడదాం.**
**చెట్లను మనం రక్షిస్తే అవి మనల్ని కాపాడతాయి.**
**నీటివృథాను అరికడదాం - నీటిని పొదుపుగా వాడదాం.**
**తినేముందు, తిన్న తరవాత చేతులు, కాళ్లు కడుక్కుందాం.**
**పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదాం -**
**ఆరోగ్యాన్ని కాపాడుకుందాం.**

తెలంగాణ ప్రభుత్వం

## మహిళాభివృద్ధి మరియు శిశుసంక్షేమ శాఖ - చైల్డ్ లైన్ ఫౌండేషన్

బడిలోగానీ, బడి బయటగానీ వేధింపులకు గురవుతున్నా

ఆపదలో, కష్టాలలో ఉన్న పిల్లలను రక్షించదానికి




పిల్లలతో పనిచేయిస్తున్నా, వారిని బడికి పంపకుండా వేరే కార్యక్రమాలకు ఉపయోగిస్తున్నా

కుటుంబ సభ్యులు గానీ, బంధువులు గానీ ఇబ్బందికరంగా, అసభ్యంగా ప్రవర్తిస్తున్నా

1098 (పది-తొమ్మిది-ఎనిమిది) ఉచిత టెలిఫోన్ సేవా సౌకర్యానికి ఫోన్ చేయండి

SCERT TELANGANA

# మనం - మన పరిసరాలు

## మూడో తరగతి

## పరిసరాల విజ్ఞానం


### సంపాదకులు

**ప్రొఫెసర్ వి. సుధాకర్**

ఆంగ్లం, విదేశీయభాషల విశ్వవిద్యాలయం (EFLU), హైదరాబాద్.

**డా॥ నన్నూరు ఉపేందర్‌రెడ్డి**

ప్రొఫెసర్, విద్యాప్రణాళిక, పాఠ్యపుస్తక విభాగం,
రాష్ట్ర విద్య, పరిశోధన, శిక్షణ సంస్థ, హైదరాబాద్.

**శ్రీ బి.ఆర్. జగదీశ్వర్ గౌడ్**

ప్రిన్సిపాల్, జిల్లా విద్య, శిక్షణ సంస్థ, ఆదిలాబాద్

### విషయనిపుణులు

**శ్రీ సువర్ణ వినాయక్**

కో-ఆర్డినేటర్, ఎస్.సి.ఇ.ఆర్.టి, హైదరాబాద్

**శ్రీ అలెక్స్ ఎం. జార్జ్**

ఏకలవ్య, మధ్యప్రదేశ్

**శ్రీ కమల్ మహేంద్రూ**

విద్యాభవన్ సొసైటీ, ఉదయ్‌పూర్

### పాఠ్యపుస్తక అభివృద్ధి, ప్రచురణ సమితి

**చారు సిన్హా** IPS (అడ్వైజర్, జెండర్ సెన్సిటివిటి)

డైరెక్టర్, ఎ.సి.బి. తెలంగాణ, హైదరాబాద్.

**శ్రీమతి బి.శేషుకుమారి**

సంచాలకులు,
రాష్ట్ర విద్య, పరిశోధన, శిక్షణ సంస్థ,
హైదరాబాద్.

**డా॥ నన్నూరు ఉపేందర్‌రెడ్డి**

ప్రొఫెసర్, విద్యాప్రణాళిక,
పాఠ్యపుస్తక విభాగం,
రాష్ట్ర విద్య, పరిశోధన, శిక్షణ సంస్థ,
హైదరాబాద్.

**శ్రీ బి.సుధాకర్**

సంచాలకులు,
ప్రభుత్వ పాఠ్యపుస్తక ముద్రణాలయం
హైదరాబాద్.



## తెలంగాణ ప్రభుత్వ ప్రచురణ, హైదరాబాద్





తెలంగాణ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ 2019-20



SCERT TELANGANA

© Government of Telangana, Hyderabad

*First Published 2012*
*New Impressions 2013, 2014, 2015, 2016, 2017, 2018, 2019*

**All rights reserved**

No part of this publication may be reproduced, stored in a retrieval system, or transmitted, in any form or by any means without the prior permission in writing of the publisher, nor be otherwise circulated in any form of binding or cover other than that in which it is published and without a similar condition including this condition being imposed on the subsequent purchaser.

The copy right holder of this book is the Director of School Education, Hyderabad, Telangana.

This Book has been printed on 70 G.S.M. Maplitho
Title Page 200 G.S.M. White Art Card

**తెలంగాణ ప్రభుత్వంవారిచే ఉచిత పంపిణీ 2019-20**

*Printed in India*
at the Telangana Govt.Text Book Press,
Mint Compound, Hyderabad,
Telangana.

SCERT TELANGANA

# ముందుమాట

మానవులందరూ సంఘజీవులు. ఆయా సమాజాలకు చెందిన నియమాలతో, జీవన విధానాలలో మమేకం కావడం ద్వారా సమాజంలో జీవించగలుగుతారు. ఇందుకోసం పిల్లలందరికీ తమ చుట్టూ ఉన్న పరిసరాలతో, సమాజాల గురించీ అవగాహన ఏర్పడాలి. ప్రాథమిక స్థాయిలో పరిసరాల విజ్ఞానం పేరుతో నేర్చుకుంటే, ప్రాథమికోన్నత, ఉన్నత స్థాయిల్లో సాంఘికశాస్త్రం, విజ్ఞానశాస్త్రం పేర్లతో మరింత విస్తృతంగా నేర్చుకుంటారు. ప్రాథమిక స్థాయిలో పిల్లలు తమ చుట్టూ ఉన్న పరిసరాల గురించి, పరిసరాల ద్వారా, పరిసరాల కోసం అభ్యసించాల్సి ఉంటుంది.

జాతీయ విద్యాప్రణాళికా చట్రం 2005 (NCF), నిర్బంధ ఉచిత విద్యాహక్కు చట్టం 2009 మార్గదర్శకాల ప్రకారం మన రాష్ట్ర విద్యాప్రణాళికా పరిధి పత్రం 2011 (SCF) రూపొందించారు. వీటి ప్రకారం తరగతివారీగా సాధించాల్సిన విద్యాప్రమాణాలను కూడా నిర్ధారించారు. వీటిని సాధించడానికి జాతీయ విద్య, పరిశోధన, శిక్షణ సంస్థ (NCERT) ఇతివృత్తాలను, రాష్ట్ర విద్యాప్రమాణాలను, సిలబస్‌ను పరిగణనలోకి తీసుకుని 3వ తరగతికోసం పరిసరాల విజ్ఞానం పాఠ్యపుస్తకాన్ని **"మనం-మన పరిసరాలు"** అనే పేరుతో రూపొందించారు.

ఈ పాఠ్యపుస్తకంలో కుటుంబం, స్నేహితులు వాళ్ళ మధ్య సంబంధాలు, పని, ఆటలు, జంతువులు, మొక్కలు, ఆహారం, నీరు, నివాసాలు, ప్రయాణం, మన గ్రామం, తయారుచేసే వస్తువులు అనే ఇతివృత్తాలతో 16 పాఠాలు రూపొందించారు. పిల్లలందరికి అర్థమయ్యేలా సరళమైన భాష, చిత్రాలు, వాస్తవ చిత్రాలతో పాఠాలు ఉన్నాయి. పిల్లలకు ఉండే సహజమైన కుతూహలం, జిజ్ఞాస, ప్రశ్నించేతత్వం కొనసాగేలా చేయడానికి అభ్యాసాలు, కృత్యాలు ఉన్నాయి. ప్రతీ పాఠంలో పిల్లలు సొంతంగా సమాచారాన్ని సేకరించి జ్ఞాననిర్మాణం చేసుకోడానికి వీలుగా పరిశీలనలకు, అన్వేషణలకు, సమాచార నైపుణ్యాలకు సంబంధించిన కృత్యాలు, ప్రాజెక్టు పనులు వంటి అభ్యాసాలను చేర్చారు. నిరంతర సమగ్ర మూల్యాంకనాన్ని దృష్టిలో పెట్టుకుని కృత్యాలు, అభ్యాసాలు, ప్రశ్నలను ప్రతీ పాఠ్యాంశంలో అంతర్భాగంగా పొందుపరిచారు. పాఠం అనంతరం **'ఇవి చేయండి'** పేరుతో అభ్యాసాలు ఉన్నాయి. వీటిలో విషయావగాహన, బొమ్మలు గీయడం, రంగులు వేయడం, సమాచార నైపుణ్యాలు - ప్రాజెక్టు పనులు, ప్రశంస, ప్రశ్నించడం అనే సామర్థ్యాలను సాధించడానికి వీలుగా అభ్యాసాలు లోగోలతో కూడి ఉన్నాయి. అలాగే పాఠానికి సంబంధించిన ముఖ్యమైన భావనలను **'కీలకపదాలు'** రూపంలో చేర్చారు. పాఠంలోని ముఖ్యాంశాలను పునశ్చరణకోసం **'మనం నేర్చుకున్నవి'** అనే శీర్షికతో పొందుపరిచారు. పిల్లలు, తమను తాము సొంతంగా అంచనావేసుకోడానికి వీలుగా **'నేనివి చేయగలను'** అనే స్వీయమూల్యాంకనం అభ్యాసాన్ని కూడా చేర్చారు.

ఈ పాఠ్యపుస్తకం పిల్లలకు నేరుగా సమాచారాన్ని అందించకుండా, సొంతంగా గ్రహించడానికి ప్రాధాన్యమిచ్చింది. ఇందుకోసం తమతోటివారితో, ఉపాధ్యాయులతో, తల్లిదండ్రులతో, సమాజ సభ్యులతో చర్చించేలా పూర్తి తరగతి గది కృత్యాలు, జట్టు కృత్యాలు, వ్యక్తిగత కృత్యాలు ఉన్నాయి. పరిసరాల గురించి పిల్లలు పరిసరాల్లోకి వెళ్లి అధ్యయనం చేసినప్పుడు వాటిలో ఉండే విభిన్నత్వాన్ని, వైవిధ్యాన్ని అర్థంచేసుకోగలుగుతారు. సమాజంలో, పరిసరాల్లోని విభిన్నత్వాన్ని ఒక సహజమైన అంశంగా గుర్తించి దాన్ని ప్రశంసించగలుగుతారు. తమను తాము అవసరాలకనుగుణంగా మార్చుకొని సర్దుబాటు చేసుకోగలుగుతారు.

ఇందుకోసం ఉపాధ్యాయులు అనువైన సామగ్రిని, బోధన వ్యూహాలను రూపొందించుకొని అమలుపరచాలి. ఈ కోణంలో పాఠ్యపుస్తకాన్ని ఒక సహకారిగా మాత్రమే చూడాలి. పిల్లల అనుభవాలను, స్థానిక పరిసరాలను ఒక బలమైన వనరుగా భావించి పాఠ్యపుస్తకాన్ని సమర్థంగా అమలు చేస్తారని ఆశిస్తున్నాం. దీనివల్ల పిల్లల్లో ప్రక్రియా నైపుణ్యాలు వృద్ధిచెంది శాస్త్రాభ్యసనం పట్ల ఆసక్తి పెరుగుతుందని నమ్ముతున్నాం.

దీని రూపకల్పనలో పాల్గొన్న ఉపాధ్యాయులు, ఉపన్యాసకులు, చిత్రకారులు, విషయనిపుణులు, డి.టి.పి, లే-ఔట్ చేసినవారికి, పాఠ్యప్రణాళికావిభాగసభ్యులకు అభినందనలు. పాఠ్యపుస్తకాన్ని అందంగా, ఆకర్షణీయంగా పిల్లల్లో ప్రక్రియా నైపుణ్యాలు వృద్ధిచెందేలా రూపొందించడంలో దిశానిర్దేశం చేసిన విషయనిపుణులకు ప్రత్యేక కృతజ్ఞతలు. సంపాదకవర్గానికి కూడా ధన్యవాదాలు. భాషాపరమైన సవరణలు చేసిన శ్రీ పోరంకి దక్షిణామూర్తి, విశ్రాంత ఉపసంచాలకులు తెలుగు అకాడమి, హైదరాబాద్, వారికి ప్రత్యేక ధన్యవాదాలు. ఈ పాఠ్యపుస్తకం భవిష్యత్ అభ్యసనానికి అవసరమైన పాటవాన్ని, సామర్థ్యాలను పెంపొందించడానికి తోడ్పడుతుందని ఆశిస్తున్నాం.

**శ్రీమతి బి. శేషుకుమారి**
సంచాలకులు
రాష్ట్ర విద్య, పరిశోధన, శిక్షణ సంస్థ, హైదరాబాద్.

తేది : 27-03-2012
స్థలం : హైదరాబాద్.


తెలంగాణ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ 2019-20
SCERT TELANGANA

# జాతీయ గీతం

– రవీంద్రనాథ్ ఠాగూర్

జనగణమన అధినాయక జయహే!
భారత భాగ్య విధాతా !
పంజాబ సింధ్ గుజరాత మరాఠా,
ద్రావిడ ఉత్కళ వంగా!
వింధ్య హిమాచల యమునా గంగా,
ఉచ్ఛల జలధి తరంగా!
తవ శుభనామే జాగే!
తవ శుభ ఆశిష మాగే!
గాహే తవ జయగాథా!
జనగణ మంగళదాయక జయహే
భారత భాగ్య విధాతా!
జయహే! జయహే! జయహే!
జయ జయ జయ జయహే

# ప్రతిజ్ఞ

– పైడిమర్రి వెంకట సుబ్బారావు

భారతదేశం నా మాతృభూమి. భారతీయులందరూ నా సహోదరులు.

నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను. సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం. దీనికి అర్హత పొందడానికి సర్వదా నేను కృషి చేస్తాను.

నా తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను, పెద్దలందరినీ గౌరవిస్తాను. ప్రతివారితోనూ మర్యాదగా నడుచుకొంటాను. జంతువులపట్ల దయతో ఉంటాను.

నా దేశం పట్లా, నా ప్రజలపట్లా సేవానిరతి కలిగిఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.

వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందానికి మూలం.



SCERT TELANGANA

# రూపకల్పనలో పాల్గొన్నవారు

**శ్రీ సువర్ణ వినాయక్,** కో-ఆర్డినేటర్,
విద్యాప్రణాళిక, పాఠ్య పుస్తక విభాగం,
రాష్ట్ర విద్య, పరిశోధన, శిక్షణ సంస్థ, హైదరాబాద్.

**శ్రీ కె. లక్ష్మీనారాయణ**
ఉపన్యాసకులు, జిల్లా విద్యాశిక్షణ సంస్థ,
అంగలూరు, కృష్ణాజిల్లా.

**శ్రీ బి. రామకృష్ణ,** స్కూల్ అసిస్టెంట్
GGHS నల్లగుట్ట, (న్యూ) సికింద్రాబాద్, హైదరాబాద్.

**శ్రీ ఎన్.సి. జగన్నాథ్,** ఎస్.జి.టి.
GHS కుల్సుంపురా, హైదరాబాద్.

**శ్రీ ఇ.డి. మధుసూదన్ రెడ్డి,** స్కూల్ అసిస్టెంట్
ZPHS. (Boys), కోస్గి మహబూబ్‌నగర్.

**శ్రీ కె.వి. సత్యనారాయణ,** ఎం.ఆర్.పి.
గరిడేపల్లి మండలం, నల్లగొండ జిల్లా.

**శ్రీ షేక్ బ్రహ్మాజీ షా,** ఎస్.జి.టి.
PS చిన్నతాళ్లపాలెం, రామచంద్రపురం మండలం,
తూర్పుగోదావరి జిల్లా.

**శ్రీ మేడా హరిప్రసాద్,** స్కూల్ అసిస్టెంట్
ZPHS ఆకుమళ్ల, సంజామల మండలం, కర్నూలు జిల్లా.

**శ్రీ గడ్డమీది రథంగపాణి రెడ్డి,** స్కూల్ అసిస్టెంట్
జి.ప.ఉ.పా. పోల్కంపల్లి, మూసాపేట (మం.)
మహబూబ్‌నగర్ జిల్లా.

**శ్రీమతి పులిపాటి పరమేశ్వరి,** ఎస్.జి.టి.,
M.P.U.P.S., తక్కళ్ళపల్లి, చింతపల్లి మం॥,
నల్లగొండ జిల్లా.

**శ్రీమతి వంగీపురం స్వర్ణలత,** స్కూల్ అసిస్టెంట్
ZPHS, పాత పట్టిసం, పశ్చిమ గోదావరి జిల్లా.

**శ్రీ కె. ఉపేందర్ రావు,** ఎస్.జి.టి.
PS పీర్యాతాండ, తుర్కపల్లి మండలం, నల్లగొండ జిల్లా.

**కుమారి శాలిని**
విద్యాభవన్ సొసైటీ, ఉదయ్‌పుర్.

**శ్రీ ఎ. మహేందర్ రెడ్డి**
LFL HM, ప్రాథమిక పాఠశాల,
సోమనగుర్తి, రంగారెడ్డి జిల్లా.

**డా॥ ఆర్. సతీశ్‌బాబు**
PS బుర్కపిట్ట తాండా, సూర్యాపేట మండలం,
నల్లగొండ జిల్లా.

## సమన్వయం

**శ్రీమతి డి. విజయలక్ష్మి**
ఉపన్యాసకులు, రాష్ట్ర విద్య, పరిశోధన, శిక్షణసంస్థ,
హైదరాబాద్.

**శ్రీ గడ్డమీది రథంగపాణి రెడ్డి**
స్కూల్ అసిస్టెంట్, ZPHS పోల్కంపల్లి, అడ్డాకల్ (మం.),
మహబూబ్‌నగర్ జిల్లా.

## చిత్రకారులు

**శ్రీ కూరెళ్ల శ్రీనివాసు,** స్కూల్ అసిస్టెంట్ తెలుగు, జి.ప.ఉ.పా. పోచంపల్లి, నల్లగొండ జిల్లా.

**శ్రీ బి. కిశోర్ కుమార్,** ఎస్.జి.టి. యు.పి.ఎస్. అల్వాల అనుమల మండలం, నల్లగొండ జిల్లా.

**శ్రీ సయ్యద్ అస్మదుల్లా,** డ్రాయింగ్ టీచరు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఖాజీపేట, వరంగల్ జిల్లా.



SCERT TELANGANA

# ఉపాధ్యాయులకు సూచనలు

- పిల్లలు తమ చుట్టూ ఉన్న పరిసరాల గురించి అర్థం చేసుకోవాలి. ఆ పరిసరాలతో సర్దుబాటు కావాలి. ఇందుకోసం తమ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశీలించడం, అన్వేషించడం ద్వారా పరిసరాల గురించి అవగాహన పొందాలి. కాబట్టి ప్రాథమిక స్థాయిలో పరిసరాల విజ్ఞానం పాఠ్యపుస్తకానికి **'మనం-మన పరిసరాలు'** అని పేరుపెట్టారు.
- జాతీయ విద్య, పరిశోధన, శిక్షణ సంస్థ (NCERT) పాఠ్యపుస్తకాల ఇతివృత్తాలను పరిగణనలోకి తీసుకొని మన రాష్ట్ర పరిస్థితులకు అనుగుణంగా సిలబస్‌ను, పాఠ్యాంశాలను రూపొందించారు.
- మన కుటుంబ సభ్యుల మధ్య సంబంధాలు, పని, ఆటలు, జంతువులు, మొక్కలు, ఆహారం, దుస్తులు, నివాసాలు, ప్రయాణం, నీరు, తయారుచేసే వస్తువులు, గ్రామం అనే ఇతివృత్తాల ఆధారంగా పాఠ్యాంశాలను రూపొందించారు.
- ఈ పాఠ్యపుస్తకంలోని 16 పాఠాలను నాలుగు భాగాలుగా (ఫార్మాటివ్ అసెస్‌మెంట్ కొరకు) చేశారు. మొదటి భాగంలో 4 పాఠాలు, 2వ భాగంలో 4 పాఠాలు, 3వ భాగంలో 5 పాఠాలు, 4వ భాగంలో 3 పాఠాలు ఉన్నాయి.
- ప్రతి పాఠంలో పిల్లలు సులభంగా అర్థంచేసుకోడానికి వీలుగా చిత్రాలు ఉన్నాయి. ప్రతీ పాఠం కూడా నిత్యజీవిత సన్నివేశాలు, సంఘటనలు లేదా పిల్లలకు పరిచయమున్న అనుభవాలతో ప్రారంభమౌతుంది.
- ఏ పాఠాన్ని బోధించినా ఆ పాఠం గురించి పిల్లల చేత మాట్లాడించాలి. వాళ్ల అనుభవాలను చర్చించాలి. ఇందుకు సంబంధించిన కీలక ప్రశ్నలతో పాఠ్యబోధన ప్రారంభం కావాలి.
- పిల్లలు పరిశీలించేలా, తమ తోటివారు / కుటుంబ సభ్యులు / పెద్దలు / సమాజసభ్యుల నుండి సమాచారాన్ని సేకరించేలా, సేకరించిన సమాచారాన్ని పట్టిక రూపంలో తయారుచేసేలా, తోటివారితో చర్చించేలా, చిన్నచిన్న ప్రయోగాలు, అన్వేషణలు, ప్రాజెక్టుపనులతో కూడిన అభ్యాసాలు ఉన్నాయి.
- ఈ పాఠ్యపుస్తకం ప్రధానంగా పిల్లల్లో ప్రక్రియానైపుణ్యాలు పెంపొందించడానికి ఉద్దేశించినది. కాబట్టి పూర్తి తరగతి గదిలో, జట్టులో, వ్యక్తిగతంగా చేసేలా కృత్యాలు, అభ్యాసాలు ఉన్నాయి. వీటిని నిర్వహించడానికి వీలుగా లోగోలను కూడా చేర్చారు. వీటికి అవసరమైన సామగ్రిని ఉపయోగించి నిర్వహించాలి.
- పిల్లలు, ఏమి నేర్చుకున్నారో తెలుసుకోడంతోపాటు పిల్లల అనుభవాలను, ఆలోచనలను సృజనాత్మకతను వ్యక్తపరచడానికి ఉద్దేశించినవే అభ్యాసాలు. కాబట్టి పిల్లలందరూ పాల్గొనేలా అవకాశం ఇవ్వాలి.
- ప్రతీ పాఠం చివర **'ఇవి చేయండి'** అనే పేరుతో విద్యాప్రమాణాలను దృష్టిలో పెట్టుకొని అభ్యాసాలు చేర్చారు. వీటిని పిల్లలు జట్లుగా లేదా వ్యక్తిగతంగా చేసేలా చూడాలి.
- ప్రతీ పాఠం చివర **'కీలక పదాలు'** ఉన్నాయి. ఇవి ఆ పాఠానికి సంబంధించిన ముఖ్యమైన భావనలు. పాఠం పూర్తి కాగానే కీలక పదాల మీద పిల్లల అవగాహనను పరీక్షించాలి. అల్లే **'మనం నేర్చుకున్నవి'** అనే శీర్షికతో పాఠంలోని ముఖ్యాంశాలు ఉన్నాయి. వీటిని పిల్లల చేత చదివించాలి. ఇవి పునశ్చరణకు ఉద్దేశించినవి.
- పాఠం చివర **'నేనివి చేయగలనా?'** అనే శీర్షికతో అభ్యాసం ఉంది. వాటిలోని అంశాలను పిల్లలే సొంతంగా గుర్తించేలా చూడాలి. వీటిలో తరగతిలోని 80% మంది పిల్లలు చేయగలిగినప్పుడే తరవాత పాఠాన్ని ప్రారంభించాలి.
- నిరంతర సమగ్ర మూల్యాంకనాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతీ పాఠంలో ప్రశ్నలు, కృత్యాలు / అభ్యాసాలను అంతర్భాగంగా చేర్చారు. అలాగే **'నేనివి చేయగలనా?'** అనే స్వీయమూల్యాంకన అభ్యాసం కూడా ఇందుకు ఉద్దేశించినదే. ప్రతీ పాఠం పూర్తికాగానే అభ్యాసాలలో పేర్కొన్న విధంగా సామర్థ్యాలవారీగా పిల్లల ప్రగతిని నమోదు చేయడానికి ఒక ప్రత్యేక రిజిస్టర్ ఏర్పాటు చేసుకుని నమోదు చేయాలి.
- జులై, సెప్టెంబర్, డిసెంబర్, ఫిబ్రవరి మాసాల్లో ఫార్మాటివ్ మదింపు ప్రగతిని, అలాగే సెప్టెంబర్/అక్టోబర్, మార్చి/ఏప్రిల్ మాసాల్లో సమ్మేటివ్ మదింపు ప్రగతిని నిరంతర సమగ్ర మూల్యాంకనంగా నమోదుచేయాలి.
- ఉపాధ్యాయుల మార్గదర్శనం కోసం బోధనాభ్యసన వ్యూహాలను, ఆశించిన అభ్యసన ఫలితాలను, తరగతి వారీగా, విషయం వారీగా, సిలబస్ వారీగా కరదీపిక రూపంలో తయారుచేసి పాఠశాలలకు అందివ్వడం జరిగింది. ఈ కరదీపిక సహాయంతో ఉపాధ్యాయులు ఉత్తమ బోధనాభ్యసన ప్రక్రియలను నిర్వహించి తద్వారా విద్యార్థులందరూ ఆశించిన అభ్యసన ఫలితాలు సాధించేలా కృషి చేయాలి.
- ఉపాధ్యాయుల మార్గదర్శనం కోసం బోధనాభ్యసన వ్యూహాలను, ఆశించిన అభ్యసన ఫలితాలను, తరగతి వారీగా, విషయం వారీగా, సిలబస్ వారీగా కరదీపిక రూపంలో తయారుచేసి పాఠశాలలకు అందివ్వడం జరిగింది. ఈ కరదీపిక సహాయంతో ఉపాధ్యాయులు ఉత్తమ బోధనాభ్యసన ప్రక్రియలను నిర్వహించి తద్వారా విద్యార్థులందరూ ఆశించిన అభ్యసన ఫలితాలు సాధించేలా కృషి చేయాలి.

SCERT TELANGANA

# 3వ తరగతి పరిసరాల విజ్ఞానం - సిలబస్‌లోని అంశాలు

| | | |
|---|---|---|
| 1. | కుటుంబం, కుటుంబ సభ్యులు, స్నేహితులు వాళ్ళ మధ్య సంబంధాలు | కుటుంబంలోని సభ్యులు, పోలికలు, కుటుంబ చరిత్ర, రకరకాల కుటుంబాలు. |
| 2. | పనులు, ఆటలు | కుటుంబంలోని సభ్యులు చేసే పనులు, ఒకరికొకరు సహకరించుకోడం, గ్రామంలో వృత్తులు, ఇతర పనులు చేసేవాళ్లు, వాళ్ల అవసరం, పనిచేసే పిల్లలు. |
| | | రకరకాల ఆటలు, ఆటల ఆవశ్యకత, వస్తువులతో ఆడే ఆటలు, వస్తువులు లేకుండా ఆడే ఆటలు, వ్యక్తిగతంగా ఆడే ఆటలు, జట్లలో ఆడే ఆటలు, ఆటల నియమాలు, క్రీడాస్ఫూర్తి. |
| 3. | జంతువులు | మన చుట్టూ ఉన్న జంతువులు, పక్షులు, వాటి నివాసాలు, పెంపుడు జంతువులు, వలస పక్షులు, ఏవి ఎలా వెళ్తాయి? జంతువులపట్ల దయ; కీటకాలు, వాటివల్ల లాభాలు, నష్టాలు. |
| 4. | మొక్కలు | రకరకాల చెట్లు, ఇంట్లో పెంచుకునే మొక్కలు, వాటివల్ల ఉపయోగాలు, మనమెందుకు చెట్లను పెంచుకోవాలి? మన చుట్టూ పెరగని చెట్లు, నీటిమొక్కలు, ఎడారిమొక్కలు. |
| | | ఆకులలోని రకాలు (పరిమాణం, అంచు, కొన, ఆకారం, రంగు) ఆకులు రాలడం, ఆహారంగా ఆకులు, ఆకులతో అలంకరణ, ఆకులతో ఆకారాల తయారీ, ఆకులతో ఆటలు, కంపోస్టు గుంత. |
| 5. | ఆహారం | మనం ఆహారం ఎందుకు తినాలి? ఆహారం ఎక్కడినుంచి లభిస్తుంది? వండి తినే ఆహారం, వండకుండా తినే ఆహారం, వండే విధానంలో వైవిధ్యం, రకరకాల వంట పాత్రలు వాటి ఉపయోగం. |
| | | వివిధ ప్రాంతాల ఆహారపు అలవాట్లు, జంతువుల పక్షుల ఆహారపు అలవాట్లు, కలిసి భోజనం చేయడంవల్ల కలిగే ప్రయోజనం, వయస్సును బట్టి ఆహారపు అలవాట్లు. |
| 6. | మన గ్రామం, పట నైపుణ్యాలు | గ్రామాలు, గ్రామంలోని సంస్థలు - ఉపయోగాలు, గ్రామానికి రాకపోకలు, గ్రామంలోని వాళ్లు చేసే పనులు. |
| | | పటం గురించి అవగాహన, పటంలో గుర్తుల ఆవశ్యకత, పటం గీసే విధానం, పటం ద్వారా సమాచారాన్ని గ్రహించడం, తరగతిగది, బడి, వీధి, గ్రామపటం గీయడం. |
| 7. | నివాసాలు | ఇల్లు ఆవశ్యకత, ఇళ్లలో రకాలు, తాత్కాలిక నివాసాలు, వివిధ ప్రాంతాల్లోని ఇళ్లు, అపార్ట్‌మెంట్లు, ఇళ్ల పైకప్పులు. |
| | | ఇంటిని అలంకరించుకునే విధానం, శుభ్రమైన ఇల్లు, ఇంట్లో పూలమొక్కలు పెంచడం, ఇంటిని అందంగా ఉంచడంలో సహకరించుకోడం, మన పనులు మనం చేసుకోడం, అపరిశుభ్రమైన ఇల్లు, వ్యర్థపదార్థాలను చెత్త కుండీలో వేయడం. |
| 8. | మనం తయారుచేసే వస్తువులు, దుస్తులు | రకరకాల మట్టిబొమ్మలు, మట్టితో చేసిన పాత్రలు, వాటి ఉపయోగాలు, మట్టితో విగ్రహాలు, కుండల తయారీ, మట్టిపాత్రలు తగ్గడం, మట్టితో రకరకాల బొమ్మల తయారీ. |
| | | బట్టల ఆవశ్యకత, బట్టల రకాలు, పిల్లలు వేసుకునేవి, పెద్దలు వేసుకునేవి, ఆడవాళ్లు, మగవాళ్ళు వేసుకునేవి, కాలానుగుణంగా వేసుకునే బట్టలు, దుస్తులు, సంప్రదాయాలు, కుట్టించుకున్నవి, రెడీమేడ్ దుస్తులు, వృత్తులను బట్టి ధరించే బట్టలు, ఉతికిన బట్టలు వేసుకోడం, బట్టలపై డిజైన్లు. |
| 9. | నీరు | నీటి ఆవశ్యకత, నీటి వనరులు, నీటినిలవ, మనుషులకు, జంతువులకు మొక్కలకు నీళ్ల అవసరం, పరిశుభ్రమైన నీరు, అపరిశుభ్రమైన నీరు, మంచి అలవాట్లు, నీటికొరత, నీటిపొదుపు. |
| 10. | ప్రయాణం | ప్రయాణం, ప్రయాణానికి వాహనాల ఆవశ్యకత, దూరం, అవసరాన్నిబట్టి ప్రయాణ సాధనాలు, ప్రయాణసాధనాల వర్గీకరణ, ప్రయాణాల్లో ప్రమాదాలు. |

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ 2019-20

## ఈ పాఠ్యపుస్తకం ద్వారా పిల్లలు సాధించాల్సిన సామర్థ్యాలు

3వ తరగతి **"మనం-మన పరిసరాలు"** అనే పాఠ్యపుస్తకం ద్వారా సాధించాల్సిన విద్యాప్రమాణాలను కింద పేర్కొన్నారు. వీటిని విద్యాసంవత్సరంలోగా సాధించాలి. ఇందుకోసం పాఠ్యపుస్తకంలోని పాఠాలకు వీటిని అన్వయించి బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహించాలి. పరిశీలించడం, పోలికలు భేదాలు చెప్పడం, వర్గీకరించడం, సమాచార పట్టికలు తయారు చేయడం, విశ్లేషించడం, కారణాలు చెప్పడం, ప్రయోగాలు చేయడం, నిర్ధారణకు రావడం వంటి నైపుణ్యాలు పిల్లలందరూ పొందాలి.

**(1)** **విషయావగాహన :** ఈ పాఠ్యపుస్తకంలోని 16 పాఠాలకు సంబంధించిన వివిధ విషయాలను పిల్లలు అవగాహన చేసుకోవాలి. వీటిని దైనందిన జీవితానికి అన్వయించుకోవాలి. అవగాహన చేసుకోవాలి. ఉదాహరణలు ఇవ్వడం, పోలికలు భేదాలు చెప్పడం, వర్గీకరించడం, వివరించడం, కారణాలు చెప్పడం వంటివి చేయగల్గాలి.

**(2)** **ప్రశ్నించడం, పరికల్పనలు చేయడం :** పిల్లలు తాము చూసిన, విన్న వాటి గురించి, సన్నివేశాలు, సంఘటనలు, పరిసరాల గురించి ప్రశ్నించగలగాలి.

**(3)** **ప్రయోగాలు చేసి చూడడం, చెప్పడం :** పిల్లలు చిన్నచిన్న ప్రయోగాలు చేయడం ద్వారా విషయాన్ని గ్రహించి వివరించగలగాలి. తాము ప్రయోగాలు ఎలా చేశారో, ఏమేమి ఉపయోగించారో క్రమపద్ధతిలో చెప్పగలగాలి.

**(4)** **సమాచార నైపుణ్యాలు - ప్రాజెక్టు పనులు :** పిల్లలు ఇతరులను అడగడం ద్వారా, చూడడం ద్వారా, చదవడం ద్వారా సమాచారాన్ని గ్రహించాలి. ఇలా గ్రహించిన సమాచారాన్ని పట్టికలో నమోదు చెయ్యాలి. సమాచార పట్టికలు చూసి విశ్లేషించగలగాలి. నిర్ధారణలు, సాధారణీకరణలు చేయగలగాలి. పాఠాలలో ఇచ్చిన ప్రాజెక్టు పనుల్లో పాల్గొనాలి. వాటిని తరగతి గదుల్లో ప్రదర్శించి వివరించగలగాలి.

**(5)** **బొమ్మలు గీయడం, నమూనాలు తయారు చేయడం, పట నైపుణ్యాలు :** పిల్లలు బొమ్మలు గీయడంద్వారా విషయాలను వివరించగల్గాలి. ఇందుకోసం పాఠ్యాంశాలకు చెందిన చిత్రాలు గీయడం, రంగులు వేయడం వంటివి చేయగల్గాలి. తమ తరగతి గది, పాఠశాల, వీధి, గ్రామం మొదలయిన వాటి పటాలను గీయగలగాలి. పటాలలో ఉండే గుర్తుల ఆధారంగా సమాచారాన్ని గ్రహించగలగాలి.

**(6)** **ప్రశంస విలువలు, జీవ వైవిధ్యం, నిజజీవిత వినియోగం :** తమ చుట్టూ ఉండే పరిసరాలలోని జంతువులు, పక్షులు, మొక్కలు వ్యక్తులలో ఉండే గొప్పతనాన్ని గుర్తించగలగాలి. ప్రశంసించగలగాలి. దయ, సహకారం, తదానుభూతి, కలిసిపనిచేయడం వంటి లక్షణాలు పెంపొందాలి. తోటివారిని ప్రశంసించగలగాలి. సమాజంలో, పరిసరాల్లో ఉండే వైవిధ్యాలను గుర్తించగలగాలి. విభిన్నమైన ఆహారపు అలవాట్లను, జీవన విధానాలను, సంస్కృతులలోని గొప్పతనాన్ని అర్థం చేసుకోగలగాలి. వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యపు అలవాట్లను అలవర్చుకోవాలి. తమ పనులు తాము చేసుకోడం, కుటుంబంలోని వృద్ధులకు, ప్రత్యేక అవసరాలు కలిగినవారికి సహకారం అందించాలి.



SCERT TELANGANA



# విషయసూచిక






| | | | |
|---|---|---|---|
| 1. | కుటుంబం | జూన్ | 1 |
| 2. | ఎవరేం పని చేస్తారు? | జూన్ | 12 |
| 3. | ఆడుకుందాం! | జులై | 20 |
| 4. | జంతువులు - వాటి నివాసాలు | జూలై | 27 |





| | | | |
|---|---|---|---|
| 5. | మన చుట్టూ ఉన్న మొక్కలు | ఆగస్టు | 39 |
| 6. | ఆకులతో అనుబంధం | ఆగస్టు | 48 |
| 7. | మనం ఏమేమి తింటాం! | సెప్టెంబరు | 59 |
| 8. | ఆహారపు అలవాట్లు | సెప్టెంబరు | 70 |



| | | | |
|---|---|---|---|
| 9. | మన గ్రామం | అక్టోబరు | 78 |
| 10. | రకరకాల ఇళ్లు | నవంబరు | 86 |
| 11. | శుభ్రమైన ఇల్లే అందమైన ఇల్లు | నవంబరు | 94 |
| 12. | మట్టితో చేసిన మాణిక్యాలు | డిసెంబరు | 101 |
| 13. | రంగురంగుల బట్టలు | డిసెంబరు | 108 |







| | | | |
|---|---|---|---|
| 14. | ఏవేవి ఎక్కడెక్కడ? | జనవరి | 115 |
| 15. | నీరు - మన అవసరాలు | ఫిబ్రవరి | 123 |
| 16. | ఊరికి పోదాం | ఫిబ్రవరి | 134 |
| | పునర్విమర్శ | మార్చి | |


SCERT TELANGANA

యూనిట్ 1

# 1. కుటుంబం






**రమ** : తాతయ్యా! ఈ ఫొటోలో పొడుగ్గా ఉన్న బాలుడు ఎవరు?

**తాతయ్య** : మీ నాన్న శ్రీనివాస్.

**రమ** : లంగా, ఓణీ వేసుకున్నవారు ఎవరు?

**తాతయ్య** : గుర్తుపట్టలేదా? మీ అత్త సుజాత.

**రమ** : నాన్న పక్కన ఉన్నది చిన్నాన్న వెంకట్ కదా!


**తాతయ్య** : ఔను, బాగా గుర్తుపట్టావే!

**రమ** : చిన్నాన్న ఇప్పుడు ఎక్కడున్నాడు?

**తాతయ్య** : హైదరాబాదులో ఉన్నాడు.

**రమ** : హైదరాబాదులో ఎందుకుంటున్నాడు తాతయ్యా?

**తాతయ్య** : ఉద్యోగం చేస్తున్నాడు.



మీ కుటుంబంలో ఎవరెవరు ఉన్నారు?

..........................................

..........................................

..........................................

..........................................

..........................................

..........................................

..........................................

..........................................





SCERT TELANGANA


సాధారణంగా కుటుంబంలో అమ్మ, నాన్న, తాతయ్య, నాయనమ్మ, అమ్మమ్మ పిల్లలు ఉంటారు. అన్ని కుటుంబాలు ఒకే రకంగా ఉండవు. కొన్ని కుటుంబాలలో అమ్మ, నాన్న, పిల్లలు మాత్రమే ఉంటారు. మరికొన్ని కుటుంబాలలో వాళ్లతోపాటు తాత, నాయనమ్మ లాంటి వృద్ధులు కూడా ఉంటారు.

ఉద్యోగం, చదువు లేదా ఇతర కారణాల వల్ల కుటుంబ సభ్యుల్లో కొందరు వేరే చోట ఉంటారు.

మరి రమ కుటుంబంలో ఎవరెవరు ఉన్నారో తెలుసుకుందామా! రమ వాళ్ళ తాతయ్య పేరు రంగయ్య. నాయనమ్మ పేరు గంగమ్మ. రమ వాళ్ళ తాతయ్యకు ఇద్దరు కొడుకులు, ఒక కూతురు ఉన్నారు.



**కింది చిత్రం చూడండి.**






**ఎవరికి ఎవరు ఏమవుతారో రాయండి.**

1. గంగమ్మకు శ్రీనివాస్ ..................
2. రంగయ్యకు అనురాధ ....................
3. సునీల్‌కు శ్రీనివాస్ ....................
4. రంగయ్యకు అఖిల ....................
5. లతకు సుజాత ....................
6. రమకు శ్రీనివాస్ ....................
7. రమకు లత ....................
8. అఖిలకు ప్రసాద్ ....................
9. రంగయ్యకు సునీల్ ....................
10. సుజాతకు రమణ ....................






తెలంగాణ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

**రమ వాళ్ల అమ్మ, నాన్న, తాతయ్య, నాయనమ్మల పేర్లు తెలుసుకున్నారు కదా! మరి మీరు కూడా మీ తాతయ్య, నాయనమ్మ, అమ్మ, నాన్నల పేర్లు, మిగతావారి పేర్లు రాయండి.**




పైన తెలిపిన విధంగా కుటుంబ సభ్యులు వారి పూర్వీకుల వివరాలతో రాసిన పట్టికను **'వంశవృక్షం'** అంటారు.



రమ వాళ్ళ చిన్నమ్మకు పాప పుట్టింది. పాపను చూడడానికి బంధువులు వచ్చారు.

SCERT TELANGANA





సాధారణంగా పిల్లలు తమ తల్లిదండ్రులు, తాతయ్య, నాయనమ్మ, అమ్మమ్మ, అత్త, మామ, పెదనాన్న, చిన్నాన్న(కాక), చిన్నమ్మలను పోలి ఉంటారు. కొందరు పై వారిని ఎవరినీ పోలి ఉండరు.



**సరియైన జవాబును ( ✓ ) తో గుర్తించండి.**

1. ఎవరైన అపరిచితులు నీకు మిఠాయి ఇస్తే తీసుకొంటావు. (అవును / లేదు)
2. అపరిచిత వ్యక్తితో నీవు వెళ్తావు. (అవును / లేదు)
3. నిన్ను ఎవరైనా ఇబ్బంది పెడితే నీవు నీ పెద్దవారికి చెబుతావు. (అవును / లేదు)

కుటుంబంలోని వ్యక్తులు వివిధ గుణాలను కలిగి ఉంటారు. కొన్ని సార్లు మనకు కోపం వచ్చినపుడు ఇతరులను బాధించే పదాలను వాడుతాము. కాని ఇది సమస్యను పరిష్కరించదు. దీనికి బదులుగా మనము ఆ వ్యక్తితో మన కోప కారణం తెలుపుదాం. మనకు నచ్చని ప్రవర్తన లేదా సందర్భం గురించి తెలుపుదాం. మన ఇద్దరికి బాధ కలిగించని పరిష్కారాన్ని సూచిద్దాం.



**మీ కుటుంబ సభ్యుల్లో మీకు నచ్చిన ఒక గుణాన్ని రాయండి.**

| బంధుత్వం | గుణం |
|---|---|
| అమ్మ | సాహసించడం |
| నాన్న | కాపాడడం |
| .................. | .................. |
| .................. | .................. |
| .................. | .................. |

**కుటుంబ చరిత్ర**

బడిలో చేర్చడానికి రమను వాళ్లనాన్న బడికి తీసుకువచ్చారు. రమ పేరును వాళ్లనాన్న 'చిలుకూరి రమ' అని రాశారు. 'చిలుకూరి అనే ఇంటిపేరు ఎలా వచ్చింది?' అని ప్రధానోపాధ్యాయులు అడిగారు. మా పూర్వీకులు చిలుకూరి నుంచి రావడం వల్ల ఆ పేరు వచ్చిందని రమ వాళ్ల నాన్న చెప్పారు.





SCERT TELANGANA

రమవాళ్ళ తాతయ్యగారు గ్రామంలోని వాళ్లందరికీ ఏ కష్టం వచ్చినా సహాయంచేసి ఆదుకుంటారు. కాబట్టి ఆయనను అందరూ గౌరవిస్తారు. ఆయనవల్ల వాళ్ల కుటుంబం మొత్తానికి మంచి పేరు వచ్చింది. రమవాళ్ల నాన్న బట్టల వ్యాపారం చేస్తారు. ఆయనకు కూడా చుట్టుపక్కల గ్రామాల్లో మంచిబట్టలు అమ్ముతారని ఎంతో పేరుంది. రమ ఇంటిపేరు, వాళ్ల కుటుంబ చరిత్రను గురించి తెలుసుకున్నారు కదా!


మీ కుటుంబ చరిత్రను గురించి పెద్దవారిని అడిగి తెలుసుకోండి.

మీ తరగతిలోని విద్యార్థుల ఇంటిపేర్లు ఎలా వచ్చాయో చర్చించండి.



## కుటుంబాలు – రకాలు











చిత్రాలు చూశారు కదా!

- ఎవరి ఇంట్లో ఎక్కువమంది ఉన్నారు? ఎవరి ఇంట్లో తక్కువమంది ఉన్నారు?
- ఎవరెవరి ఇళ్లలో వృద్ధులు (ముసలివాళ్లు) ఉన్నారు?
- డేవిడ్, హసీనా, శివలలో ఎవరిది ఏ రకమైన కుటుంబం?
- మరి మీది ఏ రకమైన కుటుంబం ?
- మీకు తెలిసిన కుటుంబాలలోని రకాలు ఏవి ?
- మీ బంధువులలో ఎవరిని ఎలా పిలుస్తారో చెప్పండి. రాయండి.



SCERT TELANGANA



## ఆడుకుందామా!



- మీరందరూ గుండ్రంగా నిల్చోవాలి.
- ఒకరి కళ్ళకు చేతిరుమాలుతో గంతలు కట్టాలి.
- కళ్లకు గంతలు కట్టుకున్న విద్యార్థి మిగతావాళ్లలో ఒకరిని పట్టుకుని వాళ్లెవరో చెప్పాలి.
- సరిగ్గా చెపితే కళ్లకు గంతలు విప్పాలి.
- ఈ విధంగా ఒకరి తర్వాత మరొకరికి గంతలు కట్టి ఆటను కొనసాగించాలి.
- కళ్ళకు గంతలు కట్టుకున్నప్పుడు అందరినీ గుర్తించ గలిగారా? ఎందుకు?

### మీకు తెలుసా?



కళ్లులేనివాళ్లు చదవడంకోసం బ్రెయిలీ అనే లిపిని వాడతారు. ఈ లిపిని లూయిస్ బ్రెయిలీ కనిపెట్టాడు.



## ప్రత్యేక అవసరాలు గల పిల్లలు, వృద్ధులు

కళ్లు ఉండి కూడా కళ్లకు గంతలు కట్టుకోడంవల్ల అందరినీ గుర్తుపట్టలేక పోయారు కదా! మరి అసలే కళ్లు లేనివారు పనులు చేసుకోడానికి ఎంత ఇబ్బంది పడతారో ఆలోచించండి. అలాగే కొంతమందికి



SCERT TELANGANA

చెవులు సరిగా వినిపించవు. కొంతమంది పిల్లలు సరిగ్గా మాట్లాడలేరు. కొందరు నడవలేరు. ఇలాంటివాళ్లకు ఏ యే ఇబ్బందులు వస్తాయో, వాళ్లకు మనం ఎలాంటి సహాయం చేయాలో ఆలోచించండి. చెప్పండి.

**కింది చిత్రం చూడండి.**



- చిత్రంలో ఎవరెవరున్నారు?
- వీళ్లు ఏయే పనులు చేసుకోడానికి ఇబ్బందిపడతారు?
- వీళ్లకు ఎలాంటి సహాయం చేయాలి?
- మీరు ఇలాంటి వాళ్లకు ఎప్పుడైనా సహాయంచేశారా? ఎలాంటి సహాయంచేశారు?

కళ్లు లేనివాళ్లకు, శారీరక వికలాంగులకు, మూగ, చెవిటి వాళ్లకు అవసరమైన సహాయాన్ని అందించాలి. మాట్లాడడంలో ఇబ్బంది ఉన్నవాళ్లు సైగలద్వారా మాట్లాడుకుంటారు. వినికిడి సమస్య ఉన్నవాళ్లు చెవిలో మిషన్ పెట్టుకొని, కంటి చూపు సరిగా లేనివాళ్లు చూపుడు కర్రతోను, స్పర్శ ద్వారాను విషయాలను గ్రహిస్తారు. అలాగే కొంతమంది అనారోగ్యంవల్ల లేదా ప్రమాదంవల్ల తమ పనులు తాము చేసుకోలేరు. అలాంటి వాళ్లకు మనం అవసరమైన సహాయం చేయాలి.

ప్రతి సంవత్సరం డిసెంబర్ 3న **"ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం"** జరుపుతారు.

**మీకు తెలుసా?**



ప్రతి సంవత్సరం అక్టోబరు 1వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా **"వృద్ధుల దినోత్సవం"** జరుపుతారు.

అలాగే వృద్ధులు కూడా చాలా పనులు సొంతంగా చేసుకోలేరు. వాళ్ల అవసరాలు తెలుసుకొని కావలసిన సహాయం అందించాలి.

SCERT TELANGANA

## కీలక పదాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | కుటుంబం | 2. | కుటుంబ సభ్యులు | 3. | పోలికలు |
| 4. | వంశవృక్షం | 5. | బ్రెయిలీ లిపి | 6. | కుటుంబ చరిత్ర |
| 7. | ఇంటిపేరు | 8. | వృద్ధుల దినోత్సవం | 9. | వృద్ధులు |
| 10. | పూర్వీకులు | 11. | బంధువులు | 12. | ప్రత్యేక అవసరాలు గల పిల్లలు |

## మనం నేర్చుకున్నవి

★ సాధారణంగా కుటుంబంలో అమ్మ, నాన్న, తాతయ్య, నాయనమ్మ, పిల్లలు ఉంటారు.
★ ఇలా ఒకే కుటుంబంగా కలిసి ఉండేవాళ్లను కుటుంబ సభ్యులు అంటారు.
★ అమ్మ, నాన్న, అవ్వ, తాత, వాళ్ల పూర్వీకుల వివరాలు తెలిపే పట్టికను 'వంశవృక్షం' అంటారు.
★ మనకుండే నైపుణ్యాలు, స్వభావాలతో ప్రత్యేకంగా గుర్తించబడతాం.
★ కుటుంబంలోని పిల్లలకు కుటుంబ సభ్యుల, బంధువుల పోలికలు వస్తాయి.
★ అందరి ముఖాలూ ఒకేలా ఉండవు.
★ ప్రతి కుటుంబానికీ ఒక చరిత్ర ఉంటుంది. దీన్ని 'కుటుంబ చరిత్ర' అంటారు.
★ కుటుంబంలోని సభ్యుల సంఖ్యను బట్టి కుటుంబాలలో రకాలు ఉంటాయి.
★ ప్రత్యేక అవసరాలు గల అందరికీ అవసరమైన సహాయం చేయాలి.

## ఇవి చేయండి



### విషయావగాహన

1. కుటుంబం అంటే ఏమిటి? మీ కుటుంబంలో ఎవరెవరు ఉన్నారు?

2. చందు అన్నవరంలో ఉంటాడు. ఇప్పుడు మూడో తరగతి చదువుతున్నాడు. వాళ్ళమ్మ కమల కాగితంతో సంచులను తయారుచేసే చిన్నతరహా పరిశ్రమను ఇంట్లోనే నడుపుతూ తోటి మహిళలకు సహాయం చేస్తుంది. చందు తమ్ముడు ఆదిత్య. ఇద్దరూ సెలవుల్లో వాళ్ళ మామయ్య రాఘవ ఇంటికి వెళ్ళారు. అక్కడ అత్త ఉష, తాత గోపాల్, అమ్మమ్మ లక్ష్మీదేవి ఉన్నారు. చందు వాళ్ళ వదిన హేమతోను, బావ రవితోను ఎన్నో ఆటలు ఆడుకున్నాడు.

| పేరు | చందుతో ఉన్న బంధుత్వం |
|---|---|
| ఆదిత్య | తమ్ముడు |
| కమల | .................. |
| లక్ష్మీదేవి | .................. |
| రాఘవ | .................. |
| ఉష | .................. |
| రవి | .................. |



SCERT TELANGANA





3. మీ ఇంటిపేరు ఏమిటి? ఆ పేరు ఎలా వచ్చిందో తెలుసుకొని చెప్పండి.

4. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు మనం చేయాల్సిన సహాయం ఏమిటి?

ఎ) కళ్ళు కనిపించనివాళ్లకు చేయాల్సిన సహాయం :

బి) మాటలు వినబడనివాళ్లకు చేయాల్సిన సహాయం :

సి) మాట్లాడలేనివాళ్లకు చేయాల్సిన సహాయం :

డి) నడవలేనివాళ్లకు చేయాల్సిన సహాయం :

ఇ) వృద్ధులకు చేయాల్సిన సహాయం :



## సమాచార నైపుణ్యాలు - ప్రాజెక్టు పని

1. మీ మిత్రుల ఇళ్లల్లో ఎవరెవరు ఉన్నారో అడిగి కింది పట్టికలో రాయండి.

| మిత్రుని పేరు | కుటుంబ సభ్యులు | కుటుంబ సభ్యుల సంఖ్య |
|---|---|---|
| 1. ఉదా : మురళి | అమ్మ, నాన్న, తాత, చెల్లెలు, అక్క, మురళి | 6 |
| 2. | | |
| 3. | | |
| 4. | | |
| 5. | | |
| 6. | | |
| 7. | | |
| 8. | | |
| 9. | | |

పై పట్టిక ఆధారంగా జవాబులు చెప్పండి.

- ఎవరి ఇంట్లో ఎక్కువమంది ఉన్నారు?
- ఎవరి ఇంట్లో తక్కువమంది ఉన్నారు?
- ఎవరెవరి ఇళ్లల్లో వృద్ధులు ఉన్నారు?

2. మీ వంశవృక్షంలోని వ్యక్తుల ఫొటోలు సేకరించి ఆల్బమ్ తయారుచేయండి. మీ తరగతిలో దాన్ని ప్రదర్శించి ఒక్కొక్కరి గురించి చెప్పండి.





తెలంగాణ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA



## బొమ్మలు గీసి రంగులు వేయండి

1. వివిధ భావాలు చూపే ముఖ చిత్రాలు గీయండి.

2. మీ తల్లిదండ్రుల చిత్రాలను గీసి, పేర్లు రాయండి.



## ప్రశంస, విలువలు, నిజజీవిత వినియోగం

1. ఒక రోజు మీ కళ్ళకు గంతలు కట్టుకొని ఊహించండి. పాఠశాలకు ఎలా వెళ్తారు? స్నేహితులతో ఎలా ఆడుకుంటావో, నేర్చుకుంటావో క్లుప్తంగా రాయండి.

2. మీ కుటుంబం చరిత్ర మరియు విశేషాలు ఏమిటి? తెలుసుకొని రాయండి.



## ప్రశ్నించడం, పరికల్పనలు చేయడం

1. రమ తాతయ్య దగ్గరికి వెళ్లింది. వాళ్ల వంశవృక్షం గురించి తెలుసుకోవాలనుకుంది. ఇందుకోసం తాతయ్యను రకరకాల ప్రశ్నలను అడిగింది. రమ వంశవృక్షం గురించి ఏమి ప్రశ్నలు అడిగి ఉండవచ్చు? తాతయ్య ఏమి సమాధానాలు చెప్పి ఉంటాడు? ఇంటిపేరును గురించి తెలుసు కోవాలనుకుంటే మీరు ఏయే ప్రశ్నలు అడుగుతారు?



## నేనివి చేయగలను



| | | |
|---|---|---|
| 1. | కుటుంబమంటే ఏమిటో వివరించగలను. | ఔను / కాదు |
| 2. | కుటుంబసభ్యుల మధ్య చుట్టరికాలను చెప్పగలను. | ఔను / కాదు |
| 3. | కుటుంబ వంశవృక్షాన్ని గీయగలను. కుటుంబ చరిత్ర చెప్పగలను. | ఔను / కాదు |
| 4. | కుటుంబ సభ్యుల గురించిన సమాచారాన్ని పట్టికలో రాయగలను. | ఔను / కాదు |
| 5. | ప్రత్యేక అవసరాలుగల అందరికీ కావలసిన సహాయం చేయగలను. | ఔను / కాదు |
| 6. | కుటుంబ చరిత్ర, వంశవృక్షాన్ని గురించి ప్రశ్నించగలను. | ఔను / కాదు |





SCERT TELANGANA

# ౨. ఎవరేం పని చేస్తారు?




ఇది కమల ఇల్లు.  వాళ్ల ఇంట్లో అమ్మ, నాన్న, తాతయ్య, నాయనమ్మ, తమ్ముడు ఉంటారు. వాళ్లు ఏం చేస్తున్నారో పరిశీలించండి.



కమల తల్లిదండ్రులిద్దరూ తమ ఇంటిపనులలో ఒకరికొకరు సహాయం చేసుకుంటారు. కమల, ఆమె తమ్ముడు వారి తల్లిదండ్రులకు వివిధ పనులలో సహాయం చేస్తారు. కమల అవ్వ, తాతలు కూడా ఇంటిపనులలో సహాయం చేస్తారు. ఈ విధంగా ఇంట్లోని వారందరూ ఒకరికొకరు సహాయం చేసుకుంటూ పనులను చేస్తారు.

SCERT TELANGANA





తెలంగాణ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ 2019-20

కుటుంబాలలో పెద్దవాళ్లు ఇంటిపనులతో పాటు బయటిపనులు కూడా చేస్తారు. పొలాల్లో, ఫ్యాక్టరీల్లో, ఇళ్లుకట్టడంలో, రోడ్డువేయడంలో, కార్యాలయాల్లో రకరకాల పనులు చేస్తారు. పెద్దలు చేసే వివిధ రకాల పనులవల్ల కుటుంబానికి ఆదాయం వస్తుంది.



మీ ఇంట్లోవాళ్లు ఏ ఏ పనులు చేస్తారో చెప్పండి. కింది పట్టికలో రాయండి.

| కుటుంబ సభ్యుల పేర్లు | ఇంట్లో చేసే పనులు | ఆదాయంకోసం బయట చేసేపనులు |
|---|---|---|
| | | |



## ఒకరికొకరు సహకరించుకోవడం

కుటుంబంలోవాళ్లు రకరకాల పనులు చేస్తారు. కుటుంబాల్లోని పెద్దలు ఒక్కొక్కరు ఒక్కో రకమైన పని చేస్తారు. కొన్ని పనులను ఇంట్లోవాళ్లంతా కలసి చేస్తారు.

**కింది చిత్రం చూడండి. ఎవరెవరు ఏపని చేస్తున్నారో చెప్పండి.**





- తల్లిదండ్రులు వివిధ రకాల పనులు చేయడం చిత్రంలో గమనించారు కదా! అయితే తండ్రి వంట చేయడం సరైనదని మీరు అనుకుంటున్నారా? ఏవిధంగా?
- మీ కుటుంబంలో కూడా ఇలాగే ఒకరికొకరు ఏయే పనుల్లో సహాయం చేసుకుంటారు?
- మీరు ఏయే పనులు చేస్తారు? ఎవరికి సహకరిస్తారు?
- మీ ఇంట్లో అందరూ కలిసిచేసే పనులు ఏవి?

SCERT TELANGANA



## చర్చించండి. వివరాలు పట్టికలో రాయండి.

మీ తరగతిలోని ఆరుగురు విద్యార్థులను అడగండి. వాళ్ల అమ్మ, నాన్నలు ఏయే పనులు చేస్తారు? ఇంట్లోవాళ్లందరూ కలిసి చేసే పనులు ఏవి? కింది పట్టికలో రాయండి.

| స్నేహితుని పేరు | అమ్మ చేసే పని | నాన్న చేసే పని | ఇంట్లో అందరూ కలిసి చేసే పనులు |
|---|---|---|---|
| 1. | | | |
| 2. | | | |
| 3. | | | |
| 4. | | | |
| 5. | | | |
| 6. | | | |

- ఎక్కువమంది తల్లులు చేసే పనులు ఏవి?

  ..........................................................................................

  ..........................................................................................

- ఎక్కువమంది తండ్రులు చేసే పనులు ఏవి?

  ..........................................................................................

  ..........................................................................................

- కుటుంబ సభ్యులు అందరూ కలిసి చేసే పనులు ఏవి?

  ..........................................................................................

  ..........................................................................................

కుటుంబంలోని వ్యక్తులందరూ కలిసిమెలిసి పనులు చేసుకోవాలి. ఇలా ఒకరికొకరు సహాయం చేసుకోవడం వల్ల పనులు చేయడం సులభం అవుతుంది, ఒకరిపై ఒకరికి ప్రేమ, అభిమానం కలుగుతాయి.



## వృత్తులు

కుటుంబంలో అమ్మ, నాన్న, అందరూ రకరకాల పనులు చేయడంవల్ల మన అవసరాలు తీరుతాయి. మన కుటుంబంలోలాగా ఊరిలో కూడా రకరకాల పనులు చేసేవాళ్లు ఉంటారు. వాళ్ల గురించి మీకు తెలుసా?

SCERT TELANGANA





తెలంగాణ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ 2019-20

గ్రామంలో వివిధ రకాల పనులు చేసేవాళ్ల చిత్రాలు కొన్ని కింద ఉన్నాయి. వాళ్ల వల్ల ఎలాంటి ఉపయోగముంటుందో చెప్పండి.



ఈమె సమ్మక్క. బుట్టలు అల్లుతుంది.



ఈయన వెంకన్న. చెప్పులు కుడతాడు.



ఈయన కొమరయ్య. క్షౌరం చేస్తాడు.




ఈయన శంకరయ్య. కట్టెపని చేస్తాడు.

- మీ గ్రామంలో కూడా ఈ పనులు చేసేవాళ్లు ఉన్నారా?
- మీ గ్రామంలో ఇంకా ఏయే పనులు చేసేవాళ్లు ఉన్నారు?



## చర్చించండి



మీ ఊళ్లో వివిధ పనులు చేసేవాళ్లు ఉంటారు కదా! రాజయ్య రోడ్లు ఊడవడం, కాలువలు శుభ్రం చేయడం వంటి పనులు చేస్తాడు. ఊరిలో రకరకాల పనులు చేసేవాళ్లు ఇంకా ఎవరెవరు ఉంటారు? వాళ్లు ఆ పనులు చేయకపోతే ఏమౌతుంది?





SCERT TELANGANA

అన్నిపనులూ ముఖ్యమైనవే. ఆదాయంకోసం నైపుణ్యంతో చేసే పనులను 'వృత్తులు' అంటారు. అన్ని వృత్తులవాళ్లు గ్రామ అభివృద్ధికి అవసరం. అందుకే అన్ని వృత్తులవాళ్లనూ గౌరవించాలి.



## పనిచేసే పిల్లలు



ఈమె కమల. కమలకు బడికి వెళ్లడం చాలా ఇష్టం. కాని ఇప్పుడు బడికి వెళ్లడం లేదు. ఇంటిదగ్గర చెల్లెల్ని ఎత్తుకొని ఆడిస్తుంది. కమలవాళ్ల నాన్న పొలానికి, అమ్మ కూలిపనికి వెళ్తారు. కమల ఇంటిపని చేస్తూ రోజంతా ఇంటి దగ్గరే ఉంటుంది. ఎప్పుడైనా ఖాళీ సమయం దొరికితే తన పుస్తకాలను తీసి చదువుకుంటుంది. బడికి పోయే పిల్లల్ని చూసినప్పుడల్లా కమలకు బడికి వెళ్ళాలనిపిస్తుంది.

> పిల్లలు బడికి వెళ్లకుండా పనికి వెళ్లడంవల్ల కలిగే నష్టం ఏమిటి?
>
> బడికి వెళ్లని పిల్లలు కనిపిస్తే మనం ఏం చేయాలి?

తల్లిదండ్రులు పిల్లలను బడిలో చేర్పించాలి. చదువుకోవడం పిల్లల హక్కు. కాబట్టి పిల్లలందరూ రోజూ బడికి వెళ్లాలి.

### కీలక పదాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | ఇంట్లో పనులు | 2. | బయటిపనులు | 3. | ఆదాయం |
| 4. | సహకారం | 5. | వృత్తులు | 6. | కలిసిచేసే పనులు |
| 7. | పనిచేసే పిల్లలు | 8. | పిల్లలందరూ బడికి వెళ్లాలి | | |

### మనం నేర్చుకున్నవి

- ఇంట్లో వాళ్లంతా ఇంట్లో, బయట రకరకాల పనులు చేస్తారు.
- కుటుంబంలోని వ్యక్తులందరూ కలిసిమెలిసి పనులు చేసుకోవాలి.
- పెద్దలు బయట చేసే పనులవల్ల కుటుంబానికి ఆదాయం వస్తుంది.
- ఇంటిపనుల్లో పిల్లలు పెద్దలకు సహాయం చేయాలి.
- అన్ని వృత్తులవాళ్లనూ గౌరవించాలి.
- గ్రామంలో రకరకాల వృత్తులవాళ్లు ఉంటారు.
- బడిఈడు పిల్లలందరూ బడికి వెళ్లి చదువుకోవాలి.





తెలంగాణ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

## ఇవి చేయండి



### విషయావగాహన

1. కుటుంబంలోని పెద్దలు ఎందుకు పనులు చేస్తారు?
2. కుటుంబంలోని వాళ్లు కలిసి చేసే పనులకు రెండు ఉదాహరణలు రాయండి.
3. కింది పనులలో ఆదాయాన్నిచ్చేవాటికి '◯' చుట్టండి.

| | | |
|---|---|---|
| వండడం | బుట్టలు అల్లడం | ఇల్లు ఊడ్చడం |
| కుండలు చేయడం | బట్టలు ఉతకడం | చదువు చెప్పడం |
| పాత్రలు కడగడం | పండ్లు అమ్మడం | పొలంపని చేయడం |
| ఆటలు ఆడడం | చదువుకోవడం | బట్టలు కుట్టడం |
| స్నానం చేయడం | భోజనంచేయడం | పాలు అమ్మడం |

4. మీ ఊరిలో ఏయే పనులు చేసే వాళ్లున్నారు?
5. కింది చిత్రాలు చూడండి. వీళ్లు ఏ యే పనులు చేస్తున్నారు? వీళ్లు లేకుంటే ఏమౌతుంది?










### బొమ్మలు గీసి రంగులు వేయండి.


1. కింది బొమ్మలు వాటి పక్కన ఇవ్వబడిన ఖాళీల బాక్స్‌లలో గీయండి, రంగులు వేయండి. వాటిని గురించి వివరించండి.







SCERT TELANGANA







## సమాచార నైపుణ్యాలు - ప్రాజెక్టు పని

1. రకరకాల పనులు చేసేవాళ్ల వివరాలు సేకరించండి. వాళ్ల గురించి మాట్లాడండి. బొమ్మలు సేకరించి ఆల్బమ్ తయారు చేయండి. తరగతిలో ప్రదర్శించండి.

2. మీ ప్రాంతంలో బడికి వెళ్లని పిల్లల పేర్లు తెలిపి, వారు బడికి ఎందుకు వెళ్లడం లేదో తెలపండి.

3. మీ మిత్రులను అడిగి వాళ్ల అమ్మ, నాన్న ఏయే వృత్తులు చేస్తున్నారో వివరాలు సేకరించండి. పట్టికలో రాయండి.

| క్ర.సంఖ్య. | మిత్రుల పేరు | తల్లి వృత్తిపేరు | తండ్రి వృత్తిపేరు | చేసేపని |
|---|---|---|---|---|
| 1. | | | | |
| 2. | | | | |
| 3. | | | | |
| 4. | | | | |
| 5. | | | | |
| 6. | | | | |
| 7. | | | | |

SCERT TELANGANA

4. మీ ఇంట్లో ఈ కింది పనులు ఎవరెవరు కలిసి చేస్తారో '✓' చేయండి

| పనిపేరు | అమ్మ | నాన్న | నేను | తమ్ముడు/అన్న | అక్క/చెల్లి | తాత | నానమ్మ |
|---|---|---|---|---|---|---|---|
| ఇల్లు శుభ్రంచేయడం | | | | | | | |
| వంటచేయడం | | | | | | | |
| నీళ్లు తేవడం | | | | | | | |
| బట్టలు ఉతకడం | | | | | | | |
| పొలం పనులు | | | | | | | |
| కూరగాయలు తేవడం | | | | | | | |
| దుకాణంనుంచి సరుకులు తేవడం | | | | | | | |



## ప్రశంస

1. మీ గ్రామంలో వివిధ రకాల వృత్తులు చేసేవాళ్లు ఉంటారు. వాళ్లను గౌరవించాలి. వాళ్లు ఆ వృత్తులు చేయకపోతే ఏం జరుగుతుందో చెప్పండి. రాయండి.



## ప్రశ్నించడం

1. శివయ్య వాళ్ల ఊర్లోని కమ్మరి, కుమ్మరి వృత్తులు చేసేవారి దగ్గరికి వెళ్లాడు. వాళ్లు చేసే పనుల గురించి ప్రశ్నలు అడిగాడు. శివయ్య వారిని ఏయే ప్రశ్నలు అడిగి ఉంటాడో రాయండి.



## నేనివి చేయగలను



1. కుటుంబంలోని వ్యక్తులు చేసే పనుల ఆవశ్యకతను వివరించగలను. ఔను / కాదు
2. కుటుంబంలో కలిసి చేసే పనులేవో, వ్యక్తిగతంగా చేసే పనులేవో పట్టిక ఆధారంగా వివరించగలను. ఔను / కాదు
3. మా మిత్రుల అమ్మానాన్నలు ఏ ఏ వృత్తులు చేస్తున్నారో పట్టికలో రాయగలను. ఔను / కాదు
4. పిల్లలందరూ పనికి వెళ్లకుండా బడికి వెళ్లాలని తెలుసుకున్నాను. పనిచేసే పిల్లలు కన్పిస్తే బడిలో చేరమని చెప్తాను. ఔను/ కాదు
5. కొన్ని పనిముట్ల / వస్తువుల బొమ్మలు గీయగలను. ఔను/ కాదు
6. వివిధ వృత్తులు చేసే వారిని కలిసి వాళ్ల పనులను గురించి ప్రశ్నించగలను. ఔను / కాదు





SCERT TELANGANA

# 3. ఆడుకుందాం!



మస్తాన్, రహీం, లత, కమల, జాని, గిరి ఆటలాడడానికి మైదానానికి వెళ్లారు. అక్కడ ఇంకా చాలామంది పిల్లలు ఉన్నారు. వాళ్లంతా రకరకాల ఆటలు ఆడుతున్నారు. వారు ఏయే ఆటలు ఆడుతున్నారో చూద్దామా!



- పై చిత్రంలో పిల్లలు ఏయే ఆటలు ఆడుతున్నారు?
- మీరూ ఈ ఆటలే ఆడతారా? మీరు ఏయే ఆటలు ఆడతారు?
- ఆటలంటే ఎవరికైనా చాలా ఇష్టం కదా! మరి ఆటలు ఎందుకు ఆడాలి?





తెలంగాణ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA



## ఆటలు – రకాలు

ఆదివారంనాడు గిరి ఇంట్లోనే వాళ్ల అక్కతో, చెల్లితో రకరకాల ఆటలు ఆడాడు. మస్తాన్ తన స్నేహితులతో కలిసి ఆటస్థలంలో రకరకాల ఆటలు ఆడాడు.

గిరి ఏయే ఆటలు ఇంట్లో ఆడి ఉండవచ్చు? మస్తాన్ ఏయే ఆటలు ఆటస్థలంలో ఆడి ఉండవచ్చు? జట్లలో చర్చించి కింది పట్టికలో రాయండి.

| ఇంటిలో ఆడుకునే ఆటలు | ఆట స్థలంలో / ఆరుబయట ఆడుకునే ఆటలు |
| --- | --- |
| | |



ఇంట్లో ఆడుకునే ఆటలు, ఆరుబయట ఆడుకునే ఆటల పట్టిక తయారు చేశారు కదా! మరి మీ అమ్మ, నాన్న, నానమ్మ, తాతయ్యలు వాళ్ల చిన్నతనంలో ఇవే ఆటలు ఆడేవారా? వాళ్లు ఆడిన ఆటలు ఏవి? తెలుసుకొని రాయండి.


| మీరు ప్రస్తుతం ఆడే ఆటలు | తాతయ్య, నానమ్మలు చిన్నతనంలో ఆడిన ఆటలు |
| --- | --- |
| | |






- మీ తాతయ్య, అమ్మ, నాన్నలు వారి చిన్నతనంలో ఆడిన ఆటల్లో ఇప్పుడు మీరు కూడా ఆడుతున్న ఆటలు ఏవి? మీరు ఆడని ఆటలేవి?

SCERT TELANGANA





కింది చిత్రాలను చూడండి. వీటిని ఆడడానికి ఏయే ఆటవస్తువులు అవసరమవుతాయో రాయండి. అట్లాగే వాటిని ఎక్కడ ఆడతారు? ఇంట్లోనా?  ఆరుబయటా?  కింది పట్టికలో రాయండి.

| ఆటలు | ఆట వస్తువులు |  ఎక్కడ ఆడతారు  |
|---|---|---|
|  | | |
|  | | |
|  | | |
|  | | |
|  | | |
|  | | |
|  | | |

SCERT TELANGANA






## రకరకాల ఆటలు

మీరు రకరకాల ఆటలు ఆడుతుంటారు కదా! వీటిలో కొన్నింటిని ఒక్కరే ఆడుతుంటారు. మరికొన్ని ఆటలను తోటివారితో కలిసి ఆడుతారు. ఇంకా కొన్ని ఆటలను ఎక్కువమంది కలిసి ఆడుతారు. ఇలాంటి ఆటల వివరాలు జట్లలో చర్చించి కింది పట్టికలో రాయండి.

| ఒక్కరే ఆడే ఆటలు | ఇద్దరు కలిసి ఆడే ఆటలు | ఎక్కువమంది కలిసి ఆడే ఆటలు |
|---|---|---|
| | | |

## ఆటవస్తువులు



శ్వేత, నిఖిల్, సల్మా, అజిత్, మేరీ, సంకల్ప్, మురళిలు సాయంత్రం క్రికెట్ ఆడుకోడానికి వెళ్లారు. ఇందుకోసం బ్యాటు, బంతి, వికెట్లను తమ వెంట తీసుకొని వెళ్లారు. ఇలా మీరు ఆడుకునే కొన్ని ఆటలకు ఆటవస్తువులు కావాలి కదా? అలాగే కొన్ని ఆటలు ఆడడానికి ఆటవస్తువుల అవసరం లేదు. దాగుడుమూతలు ఆడడానికి ఎలాంటి ఆటవస్తువులు అవసరం లేదు.

ఇలా ఆటవస్తువులు అవసరం లేని ఆటలు ఏవి? ఆటవస్తువులు అవసరం ఉన్న ఆటలు ఏవి? పట్టికలో రాయండి.

| ఆటవస్తువులు అవసరం లేని ఆటలు | ఆటవస్తువులు అవసరం ఉన్న ఆటలు |
|---|---|
| | |





SCERT TELANGANA



## ఆటలు - నియమాలు

రాము, జాని, గోపి, ముంతాజ్, శ్రీను, మురళి, శ్రద్ధ, పీటర్, జబ్బర్, మస్తాన్ కబడ్డీ ఆడుతున్నారు. ఆట మధ్యలో అందరూ గొడవపడ్డారు. ఆటలో చేసిన తప్పులమీద గొడవ జరిగింది. ఆట ఆగిపోయింది. మురళి, జాని, మస్తాన్ ఆట ఆడమని ఇంటికి వెళ్ళిపోయారు.

### ఆలోచించి చెప్పండి.


- పిల్లలు ఆటను మధ్యలో ఎందుకు ఆపేశారు?
- ఆటల్లో గొడవలు లేకుండా ఉండాలంటే ఏం చేయాలి? ఆలోచించండి.

### మీకు తెలుసా?



కొన్ని ఆటలను జంతువుల సహాయంతో ఆడతారు. పోలో ఆటలో ఆటగాళ్లు గుర్రాలపై స్వారీచేస్తూ బంతిని మల్లెట్ అనే కర్రతో కొడుతూ ఆడతారు.

ఏ ఆటకైనా నియమాలు ఉంటాయి. నియమాల మేరకే ఆటలు ఆడాలి. ఆటలు ఆడేటప్పుడు నియమాలను అతిక్రమించరాదు. ఆటలలో ఒకరు గెలిస్తే మరొకరు ఓడిపోతారు. గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలి. మనం ప్రతిరోజూ తప్పక ఆటలు ఆడాలి. ఆటలాడితే ఆరోగ్యంగా ఉంటాం. స్నేహితులు పెరుగుతారు. ఆటలలో నియమాలలో మాదిరిగానే వ్యక్తిగత శరీర భద్రతకు కూడా కొన్ని నియమాలు ఉన్నాయి. వీటిని వ్యక్తిగత శరీర భద్రతా నియమాలుగా పిలుస్తాము.



నవంబర్ 14, బాలల దినోత్సవం సందర్భంగా పిల్లలందరికీ ఆటల పోటీలు పెట్టారు. పరుగుపందెంలో గోపి అందరికన్నా వేగంగా పరుగెత్తి మొదటి బహుమతి పొందాడు. పాఠశాలలోని పిల్లలు, ఉపాధ్యాయులు గోపిని అభినందించారు.

- మీ పాఠశాలలో బాగా ఆటలు ఆడేవాళ్లను ఎప్పుడెప్పుడు అభినందించారు?
- ఆటలలో గెలిచిన జట్టును ఏమని అభినందిస్తారు?

### కీలకపదాలు

| | | |
|---|---|---|
| 1. రకరకాల ఆటలు | 2. ఇంట్లో ఆడుకునే ఆటలు | 3. బయట ఆడుకునే ఆటలు |
| 4. ఆటవస్తువులు | 5. నియమాలు | 6. జట్లలో ఆడే ఆట |
| 7. అతిక్రమించరాదు | 8. పరుగు పందెం | 9. గెలుపు - ఓటమి |
| 10. ఆటల పోటీలు | 11. ఆటగాళ్ల లక్షణం | 12. అభినందిస్తారు |





తెలంగాణ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

## మనం నేర్చుకున్నవి

- ఆటలు ఆడడంవల్ల ఆరోగ్యంగా ఉంటారు. ఆనందం కలుగుతుంది. స్నేహం పెరుగుతుంది.
- ఆటలు ఎన్నో రకాలు – ఒక్కరే ఆడేవి, జట్లుగా ఆడేవి; ఇంట్లో ఆడేవి, బయట ఆడేవి.
- ఒకప్పటికీ, నేటికీ ఆటలలో ఎన్నో మార్పులు వచ్చాయి. నేడు అనేక కొత్త ఆటలు వచ్చాయి.
- కొన్ని ఆటలు ఆడడానికి ఆటవస్తువులు అవసరం. కొన్నిటికి అవసరం లేదు.
- ఆటలలో గెలుపు–ఓటములను సమానంగా తీసుకోవాలి.
- ఆటలు నియమాల ప్రకారం ఆడాలి. అలాగే వ్యక్తిగత శరీర భద్రత నియమాలు కూడా పాటించాలి.

## ఇవి చేయండి





### విషయావగాహన

1. ఆటలు ఎందుకు ఆడాలి?
2. బంతితో ఆడే కొన్ని ఆటల పేర్లు రాయండి.
3. ఖోఖో ఆటకి, క్రికెట్ ఆటకి మధ్యగల భేదాలను చెప్పండి. రాయండి.
4. మీరు ఇంట్లో ఆడే ఆటలు ఏవి? వీటిని ఎప్పుడెప్పుడు ఆడతారు?
5. మీరు ఆటస్థలంలో ఆడుకొనే ఆటలు ఏవి? వీటిని ఎప్పుడెప్పుడు ఆడతారు?
6. క్రికెట్, ఖోఖో వంటి ఆటలను ఆరుబయట ఆడతాం. ఎందుకు?
7. వ్యక్తిగత శరీర భద్రత నియమాలు అని వేటిని అంటారు?



### సమాచార నైపుణ్యాలు – ప్రాజెక్టు పని

1. మీ తరగతిలోని మిత్రులకు ఏయే ఆటలు ఇష్టమో అడగండి. వాటి వివరాలు పట్టికలో రాయండి.

| | మిత్రుని పేరు | ఇష్టమైన ఆటలు |
|---|---|---|
| 1. | | |
| 2. | | |
| 3. | | |
| 4. | | |

ఎక్కువమంది ఇష్టపడే ఆటలు ఏవి?

2. వివిధ రకాల ఆటలకు సంబంధించిన చిత్రాలను దినపత్రికలనుంచి సేకరించండి. స్క్రాప్ పుస్తకంలో అతికించండి. వాటి పేర్లు రాయండి. అవి ఆడడానికి ఏయే ఆటవస్తువులు కావాలో పేర్లు రాయండి.

SCERT TELANGANA






## బొమ్మలు గీయండి. రంగులు వేయండి.

1. కింది బొమ్మలను మీ నోటు పుస్తకంలో గీయండి. రంగులు వేయండి.





## ప్రశంస

1. మీ బడిలో ఆటలు బాగా ఆడేవాళ్లు ఎవరు? వారు ఎప్పుడైనా గెలిచినప్పుడు మీరు ఏమని అభినందిస్తారు?

2. ఆటల్లో గెలుపొందినవాళ్లను చూసి మనం ఏం నేర్చుకోవాలి? అట్లాగే ఓడిన వాళ్లను చూసి కూడా మనం ఏం నేర్చుకోవచ్చు?

## ప్రశ్నించడం

1. పిల్లలు ఆటస్థలంలో కబడ్డీ (చెడుగుడు) ఆడుతున్నారు. ఇంతలో వాళ్ల మధ్య గొడవ మొదలైంది. ఇంతలో అక్కడికి ఉపాధ్యాయుడు వచ్చాడు. ఆయన వాళ్లను ఏం అడిగి ఉండవచ్చు? పిల్లలు ఏం సమాధానం చెప్పి ఉంటారు. మీరైతే ఏ ప్రశ్నలు అడుగుతారు?

## నేనివి చేయగలను

| | | |
|---|---|---|
| 1. | వివిధ రకాల ఆటలను గురించి వివరించగలను. | ఔను / కాదు |
| 2. | ఇంట్లో ఆడే ఆటలు, ఆరుబయట ఆడుకొనే ఆటలేవో చెప్పగలను. | ఔను / కాదు |
| 3. | ఎవరికి ఏ ఏ ఆటలు ఇష్టమో వివరాలు సేకరించగలను. పట్టికలో రాయగలను. | ఔను / కాదు |
| 4. | ఆటవస్తువుల చిత్రాలు గీయగలను. | ఔను / కాదు |
| 5. | ఆటలను గురించి ప్రశ్నలు అడగగలను. | ఔను / కాదు |


SCERT TELANGANA

## యూనిట్ 2

# 4. జంతువులు - వాటి నివాసాలు




ఆరోజు ఆదివారం. మహేశ్, కమల, లత, సలీం, డేవిడ్ తోటకు వెళ్లారు. తోట పక్కనే మహేశ్ వాళ్ల పొలాలున్నాయి. తోటలో, పొలాల్లో వాళ్లకు రకరకాల జంతువులు, పక్షులు కన్పించాయి. కింది బొమ్మను చూడండి. వాళ్లు ఏమేమి చూశారో చెప్పండి.



- పై చిత్రంలో ఏ ఏ జంతువులు, పక్షులు ఉన్నాయి?
- మీ చుట్టుపక్కల మీరు ఏ ఏ జంతువులను, పక్షులను చూశారు?


తోటలో అందరూ మధ్యాహ్నం వరకు ఆడుకున్నారు. అక్కడ చాలా మంది పెద్దవాళ్లు చేపలు పడుతున్నారు. మహేశ్ చేపలు పట్టడం చూడడానికి చెరువు దగ్గరకు వెళ్లాడు. చెరువులో, చెరువు గట్టుమీద కూడా రకరకాల జంతువులు కనిపించాయి. వెంటనే స్నేహితులందరినీ చెరువు దగ్గరకు రమ్మని పిలిచాడు. నీళ్లలోని జంతువులను చూడమన్నాడు. వాళ్లు నీటిలో ఏయే జంతువులు చూసి ఉంటారో చెప్పండి.







కింది చిత్రం చూడండి. ఏమేమి కనిపిస్తున్నాయి? అవి ఎక్కడ ఉంటాయో చెప్పండి.



చేపలు నీటిలోనే ఉంటాయి. కొన్ని రకాల పాములు నీటిలో ఉంటాయి; మరికొన్ని నేలమీద ఉంటాయి. అట్లాగే కప్పలు, తాబేళ్లు, మొసళ్లు, ఎండ్రకాయలు వంటివి నీటిలోనూ, నేలమీదా కూడా ఉంటాయి.

జంతువులు వేరువేరు స్థలాల్లో నివసిస్తాయి. కొన్ని చెట్లమీద, కొన్ని నీళ్లలోను, కొన్ని నేలపైన, మరికొన్ని నేల లోపల బొరియలు చేసుకుని నివసిస్తాయి.

**కింది చిత్రాలు చూడండి.**










ఏయే జంతువులు ఎక్కడెక్కడ నివసిస్తాయో చెప్పండి. రాయండి.

| జంతువు పేరు | నివాసం |
|---|---|
| ................................... | ................................... |
| ................................... | ................................... |
| ................................... | ................................... |






తెలంగాణ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA




కొన్ని జంతువులు మన ఇళ్లలో కూడా నివసిస్తాయి. కింది చిత్రం చూడండి. ఇళ్లలో ఉండే జంతువుల బొమ్మలకు రంగులు వేయండి. ఇళ్లలో పెంచుకునే జంతువులను "పెంపుడు జంతువులు" అంటారు.



SCERT TELANGANA







## పక్షులు ఎక్కడ నివసిస్తాయి?



రంగా వాళ్లింటికి వాసు వచ్చాడు. ఇంటి పైకప్పుకు వేలాడదీసిన గిన్నెలోని నీళ్లను పిచ్చుకలు తాగుతూ స్నానం చేయడం చూశాడు. రంగా గుప్పిటితో నూకలు తెచ్చి చల్లగానే పిచ్చుకలన్నీ వచ్చి వాలి నూకలను గబగబా తినడం చూసి వాసుకు చాలా ఆనందం కలిగింది. పిచ్చుకలన్నీ ఎంత ముద్దుగా ఉన్నాయో! అన్నాడు వాసు. రంగా వాసును పెరట్లోకి తీసుకెళ్లాడు.

పెరట్లో చెట్టుకొమ్మ మీద కాకిగూడు కనిపించింది. అందులో కాకిపిల్లలు కనిపించాయి. వాటిని చూడగానే ఆనందం కలిగింది.

- కాకులు గూళ్ళను ఎందుకు కట్టుకుంటాయి?
- ఇలా చెట్లమీద గూడు కట్టుకునే ఇతర పక్షుల పేర్లు చెప్పండి. రాయండి.



పక్షులు చెట్లమీద గూడు కట్టుకొంటాయి కదా! కింది బొమ్మలు చూడండి. అవి ఏ పక్షులో చెప్పండి. అట్లాగే అవి ఎక్కడ ఉంటున్నాయో చెప్పండి.







| | | |
|---|---|---|
| పక్షి పేరు ........................ | పక్షి పేరు ........................ | పక్షి పేరు ........................ |
| నివాసం ......................... | నివాసం ......................... | నివాసం ......................... |

ఇవే కాకుండా ఇంకా కొన్ని పక్షులు ఎక్కడ నివసిస్తుంటాయో పెద్దవారిని అడిగి తెలుసుకోండి.

SCERT TELANGANA





## వలస పక్షులు



రంగా, వాసు సాయంత్రం ఆడుకుంటూ ఆకాశంలో ఎగిరే కొంగల గుంపును చూశారు. అవన్నీ ఒకే వరసలో ఆకాశంలో ఎగురుతుంటే ఎంతో అందంగా కనిపించాయి. ఇవి అప్పుడప్పుడు కనిపిస్తుంటాయి కదా! ఇవి ఎక్కడ ఉంటాయని వాసు అడిగాడు. ఇవి ఎప్పుడూ కనిపించేవి కావు. వర్షాకాలంలో కనిపిస్తాయి అని రంగా చెప్పాడు.

కొన్ని పక్షులు గుడ్లుపెట్టి పిల్లల్ని పొదగడంకోసం, ఆహారం కోసం ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వెళతాయి. అట్లాగే మరికొన్ని పక్షులు వేసవికాలంలోను, చలికాలంలోను అక్కడి వాతావరణానికి తట్టుకోలేక ఇతర ప్రాంతాలకు వలసపోతాయి. ఇలాంటి పక్షులను "వలసపక్షులు" అంటారు.

వలసపక్షులు గుంపులుగా వెళ్లడాన్ని మీరు ఎప్పుడైనా చూశారా? వాటి గురించి చర్చించండి.




## ఏవి ఎలా వెళతాయి?

జంతువులు మరియు పక్షులు ఒక చోటునుంచి మరో చోటుకు వెళ్లడానికి – కొన్ని నడుస్తూ వెళతాయి, కొన్ని పాకుతూ వెళతాయి, కొన్ని గెంతుతూ వెళతాయి, మరికొన్ని ఎగురుతూ వెళతాయి. ఇంకా కొన్ని ఈదుతూ పోతాయి. ఇందుకోసం అవి వాటి కాళ్లు, రెక్కలు, ఒక్కోసారి తోకను కూడా ఉపయోగిస్తుంటాయి. జంతువులలో ఏవేవి ఎగురుతుంటాయి? ఏవేవి పాకుతాయి? ఏవేవి గెంతుతాయి? కింది చిత్రం చూడండి. వాటిని గుర్తించండి.











## చేసి చూద్దామా!

- మీకు నచ్చిన లేదా మీరు చూసిన జంతువు చిత్రాన్ని మీ నోటు బుక్కులో గీయండి.
- ఇప్పుడు మీరు ముగ్గురు చొప్పున ఒక జట్టుగా కూర్చోండి. ఒక్కొక్క జట్టు వారు ఒక కాగితం తీసుకోండి. దాన్ని మూడు భాగాలుగా మడవండి.


1. ప్రతి జట్టులో ఒకరు మొదటి మడతపైన నచ్చిన జంతువు తల, మెడ బొమ్మ గీయాలి. గీసిన భాగాన్ని మడిచి రెండోవారికి ఇవ్వాలి.




2. జట్టులోని రెండోవారు రెండో మడతలో నచ్చిన జంతువు మొండెం బొమ్మ గీయాలి. గీసిన భాగాన్ని మడిచి మూడో వారికి ఇవ్వాలి.



3. జట్టులోని మూడోవారు మూడో మడతలో నచ్చిన జంతువు కాళ్ళు గీయాలి.



4. ఇప్పుడు కాగితం మడతలు విప్పి చూడండి. ఇదొక వింత జంతువులా ఉంది కదా!




అలాగే మిగిలిన జట్లలోని విద్యార్థులు గీసిన బొమ్మలను కూడా చూడండి.





తెలంగాణ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ 2019-20
SCERT TELANGANA

జయ, విజయ, లతలు కూడా ఇలాగే గీశారు. వారు గీసిన బొమ్మను చూడండి. దీంట్లో ఏ భాగం ఏ జంతువుదో చెప్పండి.




## జంతువుల పట్ల దయ చూపాలి

ఒకరోజు కిట్టూ బడికి వెళుతుంటే దారిలో మూలుగుతూ బాధతో అరుస్తూ ఉన్న కుక్కపిల్ల కన్పించింది. దాని కాలికి గాయం అయింది. కిట్టూ దాన్ని ఇంటికి తీసుకొని వెళ్లి వాళ్ల నాన్నకు చూపాడు. వాళ్ల నాన్న కుక్కపిల్ల గాయానికి కట్టుకట్టాడు. తర్వాత కిట్టూ గిన్నెలో పాలుపోసి దానికి తాగించాడు. పాలు తాగిన కుక్కపిల్ల ఆనందంగా తోక ఊపుతూ కిట్టూ దగ్గరకు వెళ్లింది. కిట్టూ దానికి ముద్దుగా 'పింకి' అని పేరు పెట్టుకున్నాడు. ఆ రోజునుండి పింకి, కిట్టూవాళ్ల కుటుంబంలో కలసిపోయింది. కిట్టూ చేసిన పనిని బడిలో ఉపాధ్యాయులూ, తోటిపిల్లలు ఎంతగానో మెచ్చుకున్నారు.








SCERT TELANGANA

కిట్టూ ఏం చేశాడో తెలుసుకున్నారు కదా! మీరు ఇలా ఎప్పుడైనా చేశారా? ఏం చేశారు?
మీ ఇంట్లోగాని, వీధిలోగాని ఆకలితో తిరిగే పిల్లికూనలు, కుక్కపిల్లలు కనిపిస్తే మీరేం చేస్తారు?

## సీతాకోకచిలుకకు రంగులు వేయండి.




సీతాకోకచిలుక ఎంత అందంగా ఉందో కదా! చెట్లపైన వాలుతూంటే చూడడానికి ముచ్చటగా ఉంటుంది. అలాగే తూనీగలు (బూగలు) కూడా గాలిలో ఎగురుతూ ఉంటే ఎంతో అందంగా కనిపిస్తాయి. ఇలాంటి వాటిని మనం కాపాడుకోవాలి. కాని కొంతమంది తుంటరి పిల్లలు చెట్లు ఎక్కి పక్షి గూళ్లను పడగొట్టడం, గిజిగాడి గూటిలోని గుడ్లను పగలగొట్టి వాటి గూళ్లతో ఆడుకోడం, సీతాకోకచిలుక, తూనీగ వంటివాటి రెక్కలు విరవడం, రోడ్లమీద కనిపించే కుక్కల మీదకు రాళ్లు విసరడం వంటివి చేస్తుంటారు. ఇది చాలా తప్పు.

మనతో పాటు మన పరిసరాలలో అనేక జంతువులు జీవిస్తుంటాయి. అవన్నీ మనలాంటి జీవులే. గాయపడితే మనలాగే బాధపడతాయి. అందుకే వాటిని బాధపెట్టకూడదు.



## కీటకాలు

కింది కీటకాలను చూడండి. వీటిలో మీరు వేటిని ఎక్కడెక్కడ చూశారో చెప్పండి.





SCERT TELANGANA




## కీటకాలు కుడితే ఏమౌతుంది?

రాజువాళ్ల తాతకు చలిజ్వరం వచ్చింది. డాక్టరు దగ్గరికి తీసుకొని పోయారు. డాక్టర్ పరీక్ష చేసి, మలేరియా జ్వరం వచ్చిందని చెప్పాడు. మలేరియా జ్వరం ఎందుకు వచ్చిందని రాజు డాక్టరును అడిగాడు. ఒకరకం దోమలు కుట్టడంవల్ల మలేరియా వచ్చిందని డాక్టరు చెప్పాడు.

> దోమలు కుట్టకుండా మనం ఏయే జాగ్రత్తలు తీసుకోవాలి?
>
> దోమలు పెరగకుండా మనం ఏయే జాగ్రత్తలు తీసుకోవాలి?

వీటిని చూశారా? ఇవి ఎందుకు వాడతారో చెప్పండి.







దోమలు నిలువ ఉన్న నీటిలో పెరుగుతాయి. మన పరిసరాలలో నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలి. నిలువ నీటిలో కిరోసిన్ లేదా మలాథియాన్ వంటి మందులు చల్లితే దోమలు చనిపోతాయి. కొంత మంది దోమలు కుట్టకుండా మస్కిటో కాయిల్స్ వంటివి వాడతారు. ఇవి ఆరోగ్యానికి హానికరం. కాబట్టి దోమలు కుట్టకుండా దోమ తెరలు వాడడం మంచిది.


అట్లాగే ఈగలవల్ల కూడా మనకు అనేక నష్టాలు కలుగుతాయి. ఈగలు పెంటకుప్పలమీదా, అపరిశుభ్రమైన ప్రదేశాలలోనూ ఉంటాయి. ఇలాంటిచోట్ల వ్యాధులను కలగచేసే క్రిములు కూడా ఉంటాయి. మనం తినే ఆహారపదార్థాల మీదికి వచ్చి ఈగలు వాలుతూంటాయి. ఇలా ఈగలు వాలిన కలుషిత ఆహారం తినడం వల్ల టైఫాయిడ్, కలరా వంటి రోగాలు వస్తాయి. అందుకే ఆహారపదార్థాలమీద ఈగలు వాలకుండా మూతలు ఉంచాలి.

> మూతలు లేకుండా, దుమ్మూ ధూళీ పడేటట్లుగా ఉన్న ఆహార పదార్థాలను / తినుబండారాలను మీరెక్కడైనా చూశారా? అటువంటివాటిని ఎందుకు తినగూడదో చెప్పండి.

ఈగలు, దోమలు పెరగకుండా ఉండాలంటే మన పరిసరాలలో నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలి. చెత్తను చెత్తకుండీలలో వేయాలి. మురుగునీటిమీద దోమలు పెరగకుండా కిరోసిన్ లేదా మలాథియాన్ వంటి మందులను పిచికారి చేయాలి. నీటిగుంటలు ఉండకుండా, వాటిలో చెత్తా చెదారమూ వేయకుండా మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. ఇంట్లో, బయట పరిశుభ్రత పాటిస్తే దోమలుండవు.

SCERT TELANGANA





## కీలక పదాలు

| | | |
|---|---|---|
| 1. జంతువుల నివాసాలు | 2. నీటిలో ఉండే జంతువులు | 3. వలస పక్షులు |
| 4. నేలమీద నడిచే జంతువులు | 5. పెంపుడు జంతువులు | 6. కీటకాలు |
| 7. జంతువులపట్ల దయ | 8. జీవులు | 9. పరిసరాల పరిశుభ్రత |
| 10.. మస్కిటో కాయిల్స్ | 11. మలాథియాన్ | |

## మనం నేర్చుకున్నవి

- జంతువులు నేలమీద, నీటిలోను, చెట్లమీద నివసిస్తాయి.
- ఇళ్లలో పెంచుకునే జంతువులను 'పెంపుడు జంతువులు' అంటారు.
- ఒక చోటునుంచి మరొక చోటుకు జంతువులు నడుస్తూ, పాకుతూ, ఎగురుతూ, ఈదుతూ పోతాయి.
- పక్షులు ఆహారంకోసం, అనుకూల పరిసరాలకోసం వలసపోతాయి. ఇలాంటి పక్షులను 'వలసపక్షులు' అంటారు.
- జంతువుల పట్ల దయ చూపాలి. వాటికి కావలసిన ఆహారం, నీరు ఇవ్వాలి. వాటిని సంరక్షించాలి.
- నిలవ ఉన్న నీటిలో దోమలు పెరుగుతాయి.
- అపరిశుభ్రమైన పరిసరాలలో ఈగలు, దోమలు ఉంటాయి. కాబట్టి మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి.

## ఇవి చేయండి



### విషయావగాహన

1. పెంపుడు జంతువులకు నాలుగు ఉదాహరణలు రాయండి.
2. దోమలు లేకుండా చేయాలంటే ఏం చేయాలి?
3. పక్షులు ఎందుకు వలసపోతాయి?
4. పక్షులకు, జంతువులకు ఉన్న ఏవైనా మూడు భేదాలను చెప్పండి, రాయండి.
5. కిందివాటికి మూడు పేర్లను చెప్పండి, రాయండి.

| | | | |
|---|---|---|---|
| ఎ) ఎగిరేవి | 1. ................ | 2. ................ | 3. .................. |
| బి) పాకేవి | 1. ................. | 2. ................ | 3. .................. |
| సి) నడిచేవి | 1. .................. | 2. ................ | 3. ................... |





SCERT TELANGANA

6. ఎవరిని? నేనెవరిని?

అ) నేను పొడవుగా ఉంటాను.
కాళ్లుండవు. చెవులుండవు.
పాకుతూ వెళ్తాను. పుట్టలో ఉంటాను.
ఎవరిని? నేనెవరిని?

ఆ) నీటిలో ఉంటాను.
నేనసలు నిద్రపోను.
మొప్పలతో శ్వాసిస్తాను.
ఎవరిని? నేనెవరిని?


ఇ) నాకు నాలుగు కాళ్లుంటాయి.
'మే' 'మే' అంటాను.
ఆకులు తింటాను
ఎవరిని? నేనెవరిని?


ఈ) నాకు రెక్కలు ఉంటాయి.
ఆకాశంలో చాలా ఎత్తులో ఎగురుతాను.
ఎత్తునుంచి కూడా కింద నున్న చిన్నవాటిని
చూడగలను. ఎవరిని? నేనెవరిని?



### బొమ్మలు గీయండి. రంగులు వేయండి.

1. కింది బొమ్మలు గీయండి. రంగులు వేయండి.






### కథ చదవండి:

మీ పాఠశాల గ్రంథాలయానికి వెళ్లి భీష్మసహాని రాసిన "గిజిగాని గూడు" కథ చదవండి.

SCERT TELANGANA







## సమాచార నైపుణ్యాలు - ప్రాజెక్టు పని

1. జంతువుల చిత్రాలను సేకరించి, ఆల్బమ్ తయారు చేయండి. ఒక్కొక్క జంతువును పరిశీలించి రెండు, మూడు వాక్యాలు రాయండి.

2. మీరు మీ మిత్రుల ఇళ్లకు వెళ్లి వాళ్లు ఏయే జంతువులను, పక్షులను పెంచుకుంటున్నారో వివరాలు సేకరించండి. కింది పట్టికలో రాయండి.

| క్ర.సం. | మిత్రుని పేరు | పెంచుకునే జంతువులు / పక్షుల పేర్లు |
|---|---|---|
| | | |
| | | |
| | | |
| | | |
| | | |

ఎక్కువమంది పెంచుకునే జంతువులు ఏవి?



## ప్రశంస

1. చెట్టుగూటి నుంచి పక్షి పిల్ల కింద పడింది. అది చూసిన మీరు ఏం చేస్తారో చెప్పండి, రాయండి.

2. జంతువులు కూడా మనలాంటి జీవులే. జంతువులు బాధపడకుండా ఉండాలంటే మనం ఏ ఏ పనులు చేయకూడదో మూడింటిని చెప్పండి, రాయండి.



## ప్రశ్నించడం

1. రీతు, సీత ఇద్దరూ చెట్టుపైన ఉన్న పక్షుల గూళ్లను ఆసక్తిగా చూస్తున్నారు. వాటిని గురించి తెలుసుకోవాలనుకున్నారు. అక్కడే ఉన్న పెంచలయ్యను పక్షుల గూళ్లను గురించి ప్రశ్నలు అడిగారు. వాళ్లు అడిగిన ప్రశ్నలు ఏమై ఉంటాయి? వాటిని రాయండి.



## నేనివి చేయగలను



| | | |
|---|---|---|
| 1. | వివిధ జంతువులు, పక్షులు ఎక్కడెక్కడ నివసిస్తాయో చెప్పగలను. | ఔను / కాదు |
| 2. | పెంపుడు జంతువుల వివరాలు సేకరించి పట్టిక తయారు చేయగలను. | ఔను / కాదు |
| 3. | పక్షులు / జంతువుల బొమ్మలు గీసి రంగులు వేయగలను. | ఔను / కాదు |
| 4. | పక్షులు, జంతువులంటే నాకిష్టం. వాటిమీద దయచూపిస్తాను. | ఔను / కాదు |
| 5. | పక్షుల గూళ్ల గురించి ప్రశ్నలు అడగగలను. | ఔను / కాదు |

SCERT TELANGANA



# 5. మన చుట్టూ ఉన్న మొక్కలు



సలీమాకు పూలమొక్కలంటే చాలా ఇష్టం. ఇంట్లో రకరకాల పూలచెట్లు పెంచుతున్నది. రోజూ వాటికి నీళ్లు పోస్తుంది. ఎవ్వరు కూడా వీటి ఆకులు, కొమ్మలను తెంపకుండా జాగ్రత్తగా చూసుకుంటుంది.

సలీమా పాఠశాలలో కూడా కొన్ని మొక్కలను దత్తత తీసుకుంది. వాటిని కూడా ఇంట్లో పెంచుకొనే మొక్కలలాగ జాగ్రత్తగా చూసుకుంటుంది. సెలవుల్లో కూడా అప్పుడప్పుడు వెళ్ళి నీళ్ళు పోస్తుంది. ఒకరోజు అఖిల పూలకోసం సలీమా ఇంటికి వచ్చింది. ఇద్దరు కలిసి పెరటిలోని పూలను కోసారు.

ఇద్దరు కలసి రకరకాల పూలచెట్లను చూశారు.



TELANGANA







అఖిల, సలీమా ఏయే పూలమొక్కల్ని చూసి ఉంటారు?


మీకు తెలిసిన మరికొన్ని పూలమొక్కల పేర్లు రాయండి.

పూలతో అఖిల, సలీమా ఏం చేసి ఉంటారు? పూలను వేటికి, ఎప్పుడెప్పుడు ఉపయోగిస్తారు?



సలీమా వాళ్లఇంట్లో పూలమొక్కలే కాకుండా రకరకాల కూరగాయల మొక్కలు, పండ్లచెట్లు కూడా పెంచుతున్నారు. వాటిని చూడండి.







మీ ఇంట్లో, మీ మిత్రుల ఇళ్లల్లో పెంచుకునే మొక్కల వివరాలు తెలుసుకొని రాయండి

| మిత్రుని పేరు | ఇంట్లో పెంచుకునే మొక్కల పేర్లు |
|---|---|
| 1. | |
| 2. | |
| 3. | |
| 4. | |
| 5. | |
| 6. | |

SCERT TELANGANA






తెలంగాణ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ 2019-20

ఎక్కువమంది ఇళ్లల్లో పెంచుకుంటున్న మొక్కలేవి?

కొంతమంది ఇళ్లల్లో మాత్రమే పెంచుకుంటున్న మొక్కలేవి?

సాధారణంగా ఇంటిముందర ఖాళీస్థలాల్లో రకరకాల మొక్కలు పెంచుకుంటారు. కొందరి ఇళ్ల ముందర ఖాళీస్థలం ఉండదు. ఇలాంటివాళ్లు ఏయే మొక్కలను, ఎలా పెంచుకుంటారు?

అఖిల, సలీమా ఆడుకుందామని ఆరుబయటకు వెళ్లారు. అక్కడ పిల్లలందరూ మర్రిచెట్టు కింద ఆడుకుంటున్నారు. మర్రిచెట్టుతోపాటు రోడ్డు పక్కన చింత, వేప వంటి చెట్లు కూడా ఉన్నాయి. అఖిల, సలీమా కూడా పిల్లలతో అక్కడే ఆడుకున్నారు.





చెట్లవల్ల మనకు ఎలాంటి ఉపయోగాలు ఉన్నాయి? ఆలోచించండి.

## చెట్లన్నీ ఒకే రకంగా ఉంటాయా?

అఖిల, సలీమా చుట్టు ప్రక్కల ఉన్న చెట్ల ఆకులు, కొమ్మలు, మొదళ్లు చూశారు. వాటిలో కొన్ని చెట్లు పొడుగ్గా, కొన్ని పొట్టిగా ఉన్నాయి. కొన్ని చిన్న చిన్న ఆకులతో, కొన్ని పెద్ద పెద్ద ఆకులతో ఉండే చెట్లను చూశారు. వాళ్లు చూసిన వాటిలో చిన్నచిన్న ఆకులతోను, పెద్దపెద్ద ఆకులతోను ఉండే చెట్లు ఏమై ఉంటాయి? అట్లాగే పెద్దగా ఎత్తుగా ఉండి నీడనిచ్చే చెట్లు ఏమై ఉంటాయో చెప్పండి. రోడ్డు ప్రక్కన ఎత్తుగా, పొడుగ్గా ఉన్న తాటిచెట్టును చూసి, 'అబ్బో! ఎంత ఎత్తుగా ఉందో!' అంది అఖిల.









మనచుట్టూ రకరకాల మొక్కలు, చెట్లు ఉన్నాయి కదా! అవన్నీ ఒకే ఎత్తులో ఉన్నాయా? వీటిలో కొన్ని మీకంటే తక్కువ ఎత్తులో ఉంటాయి. కొన్ని మొక్కలు మీ అంత ఎత్తు ఉంటాయి. మరికొన్ని మీకంటే చాలా ఎత్తుగా ఉంటాయి. మీ పరిసరాలలో పూర్తిగా పెరిగిన మొక్కలను, చెట్లను చూడండి. వాటి వివరాలను కింది పట్టికలో రాయండి.

| మీకంటే చిన్నగా ఉండేవి | మీ అంత ఎత్తు ఉండేవి | మీకంటే చాలా ఎత్తుగా ఉండేవి |
|---|---|---|
| | | |

SCERT TELANGANA






మర్రి, చింత, వేప వంటి చెట్లు చాలా కొమ్మలతో పెద్దగా ఉంటాయి. ఇవి నీడనిస్తాయి. అందుకే రోడ్డుపక్కన ఇలాంటి చెట్లను పెంచుతారు. వీటిలో కొన్నింటి ఆకులు, పూలు, కాయలు మనకు ఉపయోగపడతాయి. ఈ చెట్ల వల్ల మనకు కలప కూడా వస్తుంది. చెట్లకలపతో ఎన్నో వస్తువులు తయారుచేస్తారు. తాటిచెట్టు చాలా ఎత్తుగా పెరుగుతుంది. దీనికి కొమ్మలు ఉండవు. తాటిచెట్టు ఆకులు పెద్ద పెద్ద మట్టలలాగా ఉంటాయి. తాటిమట్టలను గుడిసెలమీద కప్పడానికి వాడుతారు.

ఇలాగే ఇంకా ఏ ఏ చెట్లవల్ల ఎలాంటి లాభాలు ఉన్నాయో ఆలోచించండి.

## మనమెందుకు చెట్లను పెంచుకోవాలి?

అఖిల వాళ్ల ఇంటి పెరట్లో మామిడిచెట్టు ఉంది. మామిడిచెట్టు వల్ల ఏయే లాభాలు ఉన్నాయో తెలుసా? మామిడికాయలతో పచ్చడి పెట్టుకుంటారు. మామిడిపండ్లు తింటారు. పండుగ రోజుల్లో మామిడిఆకులతో ఇంటికి తోరణాలు కడతారు. చెట్టుకు ఊయల కట్టుకొని ఊగుతారు.





మామిడి చెట్టు మనకు ఎలా ఉపయోగపడుతుందో తెలుసుకున్నారు కదా! కింది చెట్ల వల్ల మనకు ఏయే ఉపయోగాలు ఉన్నాయో జట్లలో చర్చించండి, రాయండి.



కొబ్బరిచెట్టు



వేపచెట్టు





తెలంగాణ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

## మనం చెట్లను పెంచుదాం





పైన ఉన్న రెండు చిత్రాలు పరిశీలించండి.



**జట్లలో చర్చించండి.**

- పై వాటిలో మీకు నచ్చిన చిత్రం ఏది? ఎందుకు?
- చెట్లు లేకపోతే ఏమవుతుంది. ఆలోచించి చెప్పండి.
- ఎండ బాగా ఉన్నప్పుడు చెట్ల నీడలో విశ్రాంతి తీసుకుంటున్న వారిని మీరేప్పుడైనా చూశారా?
- మీ పాఠశాలలో మీరేప్పుడైనా మొక్కలను నాటే కార్యక్రమంలో పాల్గొన్నారా?
- మీరు నాటిన మొక్కలు ఆరోగ్యంగా పెరుగుతుంటే మీకేమనిపిస్తుంది?

చెట్లు మనకి చల్లని గాలినిస్తాయి. పచ్చని ఆకులతో రంగు రంగుల పూలతో చూడటానికి ఎంతో బాగుంటాయి.

పార్కుకు గాని, పొలం దగ్గరకు గాని మీరు వెళ్ళినప్పుడు పచ్చని గడ్డిలో ఆడుకొని ఉంటారు కదా! ఊర్లలో ఎండాకాలంలో వేడిని తట్టుకోలేక అందరు చెట్ల కిందకి చేరతారు. పిల్లలు చెట్ల నీడలో రకరకాల ఆటలు ఆడి అనందిస్తారు. మీరు ఎప్పుడైనా ఇలా ఆడారా! ఇలా ఆనందించారా!

చూసారా పిల్లలూ ఇంత ఆనందాన్నిచ్చే చెట్లను మనం కాపాడుకోవాలిగదా! దానితో పాటు పాఠశాలలోను, ఇంటి ఆవరణలోను, రోడ్ల ప్రక్కన, పొలాల గట్ల వద్ద మొక్కలను పెంచటంలో మన వంతు సహాయ సహకారాలు అందించి వాటిని కాపాడుకోవాలి.

మన పాఠశాలలో నాటే మొక్కల రక్షణకు మనం బాధ్యత వహించి వాటిని సంరక్షించాలి.

ఇలా మీరు నాటిన మొక్కలు ఎవరికి ఉపయోగపడతాయో ఆలోచించండి.

## మన చుట్టూ పెరగని చెట్లు

మనం రకరకాల పండ్లను తింటాం. ఈ పండ్ల చెట్లు కొన్ని మన ప్రాంతంలో ఉంటాయి. మరికొన్ని మన ప్రాంతంలో ఉండవు. అఖిలకు ఆపిల్ పండ్లు అంటే చాలా ఇష్టం. కానీ ఆపిల్ చెట్టును ఆమె ఎప్పుడూ చూడలేదు. అలాగే మీరు చూడని పండ్ల చెట్ల పేర్లు రాయండి.

SCERT TELANGANA








.................... ....................

.................... ....................

.................... ....................

.................... ....................

.................... ....................

.................... ....................

## నీటిమొక్కలు, ఎడారిమొక్కలు

సలీమా, అఖిల స్నేహితురాళ్లతో కలిసి పొలానికి వెళ్లారు. పక్కనే ఉన్న చెరువులో తామరపూలు చూశారు. చేపలు పడుతున్న సోమయ్య వాళ్లకి తామరపూల గురించి చెప్పాడు. ఇంటికి తిరిగి వస్తూ దారిలో అఖిల ఒక మొక్క దగ్గర ఆగింది. "ఈ మొక్క చూడు, తమాషాగా ఉంది. ఆకులు లేవు. చాలా ముళ్లు ఉన్నాయి ఇదేమిటి?" అని సలీమాను అడిగింది. సలీమా ఏం చెప్పి ఉంటుంది? ఊహించండి.

కింది చిత్రాలు పరిశీలించండి, వీటి గురించి మీకు తెలుసా, ఇవి ఎక్కడ పెరుగుతాయి?


కలువ


తామర


కలబంద


నాగజెముడు

కలువ, తామర వంటివి నీటిలో పెరుగుతాయి. వీటిని 'నీటిమొక్కలు' అంటారు. బ్రహ్మజెముడు, నాగజెముడు, కలబంద వంటివి నీరు తక్కువ ఉన్న ప్రాంతాలలోను, ఇసుకలోను పెరుగుతాయి. వీటిని 'ఎడారిమొక్కలు' అంటారు.

SCERT TELANGANA



## కీలకపదాలు

1. చెట్లవల్ల లాభాలు
2. మొక్కల దత్తత
3. ఇంట్లో పెంచుకొనే మొక్కలు
4. ఎడారిమొక్కలు
5. నీటిమొక్కలు
6. ఆరుబయట పెరిగే చెట్లు


## మనం నేర్చుకున్నవి

- మన ఇళ్లల్లో, చుట్టుపక్కల వివిధ రకాల మొక్కలు పెరుగుతాయి.
- మన చుట్టూ ఉండే మొక్కలు రకరకాలుగా ఉంటాయి. కొన్ని చాలా ఎత్తుగా, కొన్ని తక్కువ ఎత్తులో, ఇంకొన్ని మరీ చిన్నగా పెరుగుతాయి.
- వేప చెట్ల వంటివి అనేక కొమ్మలతో పెద్దగా ఉంటాయి. తాటి చెట్ల వంటివి కొమ్మలు లేకుండా ఎత్తుగా పెరుగుతాయి.
- చెట్లవల్ల అనేక ఉపయోగాలున్నాయి. వీటి నుంచి పూలు, పండ్లు, కలప వంటివి లభిస్తాయి.
- కొన్ని చెట్లు మన పరిసరాలలో పెరగవు. కాని వాటినుంచి లభించే పూలు, పండ్లు వంటి వాటిని మనం చూస్తూంటాం, ఉపయోగిస్తూంటాం.
- మనం పాఠశాలలోను, ఇంటి ఆవరణలోను వీలైనన్ని ప్రదేశాలలో మొక్కలను నాటి వాటిని సంరక్షించుకుంటాము.
- ఇసుకనేలల్లో బ్రహ్మజెముడు, నాగజెముడు, కలబంద వంటి మొక్కలు పెరుగుతాయి. వీటిని ఎడారిమొక్కలు అంటారు.

## ఇవి చేయండి



### విషయావగాహన



1. పూలు, పండ్లనిచ్చే చెట్లకు కొన్ని ఉదాహరణలివ్వండి.
2. ఈత, మామిడి చెట్ల మధ్యగల పోలికలు, భేదాలేవి?
3. మల్లె, మందార మొక్కల మధ్యగల పోలికలు, భేదాలు చెప్పండి, రాయండి.
4. మీ చుట్టూ పెరగని చెట్లేవి?
5. మీ పాఠశాలలో మీరు నాటిని మొక్కను ఎలా సంరక్షించుకుంటారో రాయండి.
5. మర్రిచెట్టుకు, తాటిచెట్టుకు గల భేదాలు పట్టికలో రాయండి.



| | మర్రిచెట్టు | తాటిచెట్టు |
|---|---|---|
| ఎత్తు | | |
| ఆకులు | | |
| కొమ్మలు | | |

SCERT TELANGANA





6. సీత, లక్ష్మి వాళ్ల ఇళ్లు చూడండి. జవాబులు చెప్పండి.



సీత ఇల్లు    లక్ష్మి ఇల్లు

- మీకు ఎవరి ఇల్లు బాగా నచ్చింది? ఎందుకు?
- సీత వాళ్ల ఇంట్లో ఏమేమి ఉన్నాయి? లక్ష్మి వాళ్ల ఇంట్లో ఏమేమి లేవు?
- మీ ఇంట్లో లక్ష్మి ఇంట్లో మాదిరిగా ఖాళీ స్థలం ఉంటే మీరేం చేస్తారు?

7. సీత వాళ్ల ఇంట్లో మొక్కలను పెంచుతుంది. ఇల్లంతా పరిశుభ్రంగా ఉంచుతుంది. మరి మీరు ఈ కింది వాటిలో ఏం చేస్తున్నారో '✓' చేయండి.

- నేను ఇంట్లో మొక్కలను పెంచుతాను. (    )
- వాటికి రోజూ నీళ్ళు పోస్తాను. (    )
- కొమ్మలు,ఆకులు తెంపకుండా చూస్తాను. (    )
- మొక్కల చుట్టూ శుభ్రం చేస్తాను. (    )
- రాలిన ఆకులను తీసేస్తాను. (    )
- నేను పాఠశాలలో మొక్కలను దత్తత తీసుకున్నాను. జాగ్రత్తగా పెంచుతున్నాను. (    )

8. ఇంట్లో మొక్కలు ఉండడం అవసరం. ఎందుకనగా ..................



## బొమ్మలు గీయండి. రంగులు వేయండి.

1. కింది బొమ్మలు గీయండి. రంగులు వేయండి.









తెలంగాణ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

2. మీ ప్రాంతంలో బాగా ఎత్తుగా పెరిగే ఒక చెట్టు బొమ్మ గీయండి. దానికి రంగులు వేయండి. దాని గురించి రాయండి.



## సమాచార నైపుణ్యాలు - ప్రాజెక్టు పని

1. మీ చుట్టుపక్కల ఉన్న మొక్కలు/ చెట్లలో ఎన్నింటి పేర్లు మీకు తెలుసు? తెలిసినవాటి పేర్లు రాయండి. తెలియనివాటి పేర్లు తెలుసుకొని రాయండి.

2. మీ చుట్టుపక్కల ఉన్న పూలు, పండ్లు, నీడ, కలపనిచ్చే మొక్కల/చెట్ల పేర్లు రాయండి.

| పూలు పూసేవి | పండ్లనిచ్చేవి | నీడనిచ్చేవి | కలపనిచ్చేవి |
|---|---|---|---|
| ..................... | ..................... | ..................... | ..................... |
| ..................... | ..................... | ..................... | ..................... |
| ..................... | ..................... | ..................... | ..................... |



## ప్రశంస

1. హరితహారంలో నీవు నాటిన మొక్కను ఎవరైనా పీకేస్తే మీకేమనిపిస్తుంది ? అప్పుడు మీరేం చేస్తారు?

2. సలీమావాళ్ల బడిలో మొక్కలు చాలా ఉన్నాయి కదా! సెలవురోజుల్లో కూడా నీళ్లు పోస్తుందని జాగ్రత్తగా చూసుకుంటుందని తెలుసుకున్నారు కదా! అట్లాగే మీరు కూడా మీ బడిలో ఒక మొక్కని నాటండి లేదా దత్తత తీసుకోండి. దానికి రోజూ నీళ్లు పోయండి. నెల తర్వాత ఏం జరిగిందో చెప్పండి.



## ప్రశ్నించడం

1. అఖిల నీటిమొక్కలను గురించి తెలుసుకోవాలని అనుకుంది. ఇందుకోసం చెరువు దగ్గరకు వెళ్లింది. అక్కడ రామయ్యతాతను కలిసింది. నీటిమొక్కలను గురించి ప్రశ్నలు అడిగింది. అఖిల ఏమేమి ప్రశ్నలు అడిగి ఉండవచ్చు. ఆ ప్రశ్నలు రాయండి. రామయ్య తాత ఏం జవాబులు చెప్పి ఉండవచ్చు?



## నేనివి చేయగలను



| | | |
|---|---|---|
| 1. | మన చుట్టూ ఉండే చెట్లలో బాగా ఎత్తుగా పెరిగేవి, చిన్నగా ఉండేవి ఏవో చెప్పగలను. | ఔను / కాదు |
| 2. | చెట్లవల్ల ఉపయోగాలు చెప్పగలను. | ఔను / కాదు |
| 3. | నీటిమొక్కలు, ఎడారిమొక్కల గురించి వివరించగలను. | ఔను / కాదు |
| 4. | పూల మొక్కలు, చెట్ల బొమ్మలు గీసి రంగులు వేయగలను. | ఔను / కాదు |
| 5. | మొక్కల గురించి, చెట్ల గురించి తెలుసుకొనుటకు ప్రశ్నించగలను. | ఔను / కాదు |





SCERT TELANGANA

# ౬. ఆకులతో అనుబంధం









మనచుట్టూ ఎన్నో చెట్లు, మొక్కలు ఉన్నాయి. ఇవన్నీ రకరకాలుగా ఉన్నట్లే వీటి ఆకులు కూడా రకరకాలుగా ఉంటాయి. అరటి ఆకును చూశారా? ఎంత పెద్దగా ఉంటుందో! దీంట్లో భోజనం కూడా చేస్తారు. చింత ఆకు చూశారా? ఎంత చిన్నగా ఉంటుందో! కొబ్బరి ఆకులను చూశారా? ఎలా ఉంటుందో ఆలోచించండి. చిత్రంలో రకరకాల ఆకులు ఉన్నాయి. వీటిని గుర్తుపట్టగలరా?

- చిత్రంలో ఉన్న ఆకుల పేర్లు చెప్పండి, రాయండి.
- ఈ ఆకులన్నీ ఒకేలా ఉన్నాయా? ఏయే తేడాలున్నాయి?

ఆకులన్నీ ఒకేలా ఉండవు. కొన్ని పెద్దగా, మరికొన్ని చిన్నగా ఉంటాయి. వాటి అంచులు, కొనలు వేరువేరుగా ఉంటాయి.






SCERT TELANGANA



కింది ఆకుల అంచులు, కొనలు ఎలా ఉన్నాయో పరిశీలించండి.



సాధారణంగా కొన్ని ఆకులు నునుపు అంచుతో, మరికొన్ని రంపపుటంచుతో ఉంటాయి. కొన్ని ఆకుల కొనలు మొనదేలి, మరికొన్ని ఆకుల కొనలు గుండ్రంగా ఉంటాయి. ఇలా మరికొన్ని ఆకుల గురించి చెప్పండి.



మీరు కొన్ని ఆకులను సేకరించండి. సేకరించిన ఆకులను చేతితో తాకి చూడండి. నునుపుగా ఉన్నాయా? గరుకుగా ఉన్నాయా? పరిశీలించి పట్టికలో రాయండి.

| ఉపరితలం నునుపుగా ఉండే ఆకులు | ఉపరితలం గరుకుగా ఉండే ఆకులు |
|---|---|
| | |



## రంగు రంగుల ఆకులు

యూసుఫ్ ఇంట్లో రకరకాల క్రోటన్ మొక్కలు ఉన్నాయి. అవి రకరకాల రంగుల్లో ఉన్నాయి.



యూసుఫ్ ఇంటికి వచ్చిన రాముకు రంగు రంగుల ఆకులను చూసినప్పుడు ఆశ్చర్యం వేసింది. రాము మామిడి ఆకులు చూశాడు. దాని చిగురుటాకులు లేత ఎరుపు రంగులో, ముదురు ఆకులు ఆకుపచ్చ రంగులో, రాలిపోయే ఆకులు పసుపు రంగులో ఉండడం గమనించాడు. మరి మీరెప్పుడైనా రకరకాల రంగుల్లో ఉన్న ఆకులను చూశారా? వాటి గురించి చెప్పండి.

SCERT TELANGANA







మీరు ఏదైనా ఒక ఆకును తీసుకొని పరిశీలించండి. దాని రంగు, ఆకారం, ఆకు పైభాగం, కింది భాగం చూడండి. అవి ఎలా ఉన్నాయి? దాన్ని చేతితో తాకినప్పుడు మీకు ఎలా అనిపించింది? గరుకుగా ఉందా? నునుపుగా ఉందా? ఆకు వాసన చూడండి. ఆ వాసన ఎలా అనిపించింది? ఆకు కొనలను చూడండి? కొనలు ఎలా ఉన్నాయి?

**మీకు తెలుసా?**

బాదం చెట్టు ఆకుల రంగు, ఆకు వయస్సును బట్టి మారుతుంటుంది.



కొన్ని ఆకులను సేకరించండి. వాటి వివరాలు కింది పట్టికలో రాయండి.

| ఆకు పేరు | లేత ఆకు రంగు | ముదురు ఆకు రంగు | రాలిన ఆకు రంగు | కొనల ఆకారం | పైభాగం | కింది భాగం | వాసన |
|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | |
| | | | | | | | |
| | | | | | | | |
| | | | | | | | |
| | | | | | | | |

**ఆకులు రాలడం**

రాబర్ట్ వాళ్ల పాఠశాలలో పెద్ద చెట్టు ఉంది. సెలవురోజుల్లో పిల్లలందరూ ఆ చెట్టు నీడలో ఆడుకుంటారు. చెట్టుకున్న ఆకులన్నీ రాలిపోవడం రాబర్ట్ చూశాడు. ఆకులు లేకుండా ఉన్న చెట్టును చూసేసరికి రాబర్ట్‌కు బాధ కలిగింది. చెట్టుకు మళ్లీ ఆకులు ఎప్పుడు వస్తాయో? అని ఆలోచించసాగాడు.



- ఏయే చెట్లు ఆకులు రాలుస్తాయో పరిశీలించి చెప్పండి.
- చెట్ల ఆకులు ఎప్పుడు రాలుతాయి?
- రాలిన ఆకులు ఏమవుతాయి?
- ఆకులు రాలిన చెట్లు ఎప్పుడు చిగురిస్తాయి?






SCERT TELANGANA



## రాలిన ఆకులను ఏం చేయాలి?

సాధారణంగా చెట్ల ఆకులు రాలిపోతుంటాయి. రాలిన ఆకులతో పరిసరాలు అపరిశుభ్రంగా కనిపిస్తాయి. అందుకే వాటిని ఊడ్చి పరిసరాలను శుభ్రంగా ఉంచాలి.



**మీకు తెలుసా?**

రాలిపోయిన ఆకులను కాల్చడం వల్ల వచ్చే పొగవల్ల ఆరోగ్యానికి హాని కలుగుతుంది. అందుకే చెత్తను కంపోస్టు గుంతలో వేయాలి. కాల్చగూడదు.

### కంపోస్టు గుంత

రాబర్ట్‌వాళ్ల పాఠశాలలో ప్రతి రోజూ చెట్ల నుంచి రాలిన ఆకులను, చెత్తను ఊడ్చి పాఠశాల పరిశుభ్రత కమిటీ సభ్యులు గుంతలో వేస్తారు. అలాగే మధ్యాహ్నం భోజనం చేసిన తర్వాత మిగిలిన పదార్థాలన్నింటినీ ఆ గుంతలో వేస్తారు. కొంత మట్టిని పైన చల్లుతారు. ఇలా ఎందుకు చేస్తారో తెలుసా? కొద్ది రోజులకు ఇవన్నీ కుళ్లిపోయి ఎరువుగా మారుతాయి. ఈ ఎరువును బడితోటలోని మొక్కలకు వేస్తారు.

> మీ పాఠశాలలోని రాలిన ఆకులను ఏం చేస్తారు?



## ఆహారంగా ఆకులు

రాబర్ట్ బడినుంచి ఇంటికి రాగానే వంటగది నుంచి కూర వండుతున్న వాసన వచ్చింది. కూరలో కరివేపాకు, కొత్తిమీర వేయగానే మరింత ఘుమఘుమలాడే వాసన వచ్చింది.

> వాసన వచ్చే ఆకుల పేర్లు చెప్పండి. రాయండి.

మనం చేసుకునే వంటల్లో ఆకులను వాడడంవల్ల ఆహారానికి వాసనతోపాటు, మంచి రుచి కూడా వస్తుంది. ఆకుకూరలు ఆరోగ్యానికి ఎంతో మేలు. ఎందుకంటే అవి ఎన్నో విటమిన్లను ఇస్తాయి. వీటి ద్వారా విటమిన్లు లభిస్తాయి. కొన్ని రకాల ఆకుకూరలను వండి తింటారు. ఆకు కూరలను వండే ముందు శుభ్రంగా కడగాలి.

SCERT TELANGANA







కింది చిత్రాలు చూడండి. అవి ఏ ఆకులో చెప్పండి. వాటితో ఏమేమి చేస్తారో చెప్పండి.















**మీకు తెలిసిన మరికొన్ని ఆకుకూరల పేర్లు చెప్పండి. రాయండి.**

........................... ........................... ...........................

........................... ........................... ...........................

........................... ........................... ...........................

## ఏ ఆకులో చెప్పండి చూద్దాం!

కొత్తిమీర, పుదీనా, యూకలిప్టస్ (నీలగిరి), చింత, నిమ్మ, వేప, తులసి ఆకులను కొన్నింటిని సేకరించండి.



మీలో ఒకరి కళ్లకు గంతలు కట్టండి. అతని చేతికి ఆకును ఇచ్చి రుచి లేదా, వాసన చూసి ఆ ఆకు ఏదో చెప్పమనండి. ఎవరు ఎక్కువ ఆకులను గుర్తిస్తారో చూడండి.





తెలంగాణ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA




## ఆకులతో అలంకరణ

మీరు ఇప్పటి వరకు ఆకుల ఆకారాలు, రంగులు, రుచి, వాసనల గురించి తెలుసుకున్నారు కదా!

ఎప్పుడెప్పుడు ఇంటిని ఆకులతో అలంకరిస్తారో మీకు తెలుసా? మీ ఇంటిని ఎప్పుడైనా ఇలా అలంకరించారా?

పండుగనాడు కమల ఇంటిని ఎలా అలంకరించిందో కింది చిత్రంలో చూడండి.



పై చిత్రంలో ఇంటిని ఏయే ఆకులతో అలంకరించారు?

పండుగలప్పుడు మీరు ఏయే ఆకులను అలంకరణకు ఉపయోగిస్తారు?

మీ బడిని ఆకులతో ఎప్పుడెప్పుడు అలంకరిస్తారు? ఇందుకోసం ఏయే ఆకులను ఉపయోగిస్తారు?

సాధారణంగా పండుగలు, పెళ్లిళ్లు, జాతరలు జరిగేటప్పుడు ఇళ్లను మామిడి, కొబ్బరి, అరటి వంటి ఆకులతో అలంకరిస్తారు. ఇలా అలంకరించడంవల్ల ఇల్లు అందంగా కనిపిస్తుంది.



## ఆకులతో రంగులు



ఆ రోజు హారిక పుట్టినరోజు. కొత్త దుస్తులు వేసుకుంది. చేతులకు గోరింటాకు పెట్టుకుంది. పాఠశాలలోని పిల్లలందరికీ తన చేతులకు పెట్టుకున్న అందమైన గోరింటాకు డిజైన్లు చూపింది. పిల్లలందరూ హారికను మెచ్చుకున్నారు. చాలా బాగుందన్నారు.





SCERT TELANGANA


మీరు గోరింటాకుతో వేసే డిజైనును మీ నోటు పుస్తకంలో వేయండి. మీ కుటుంబ సభ్యులను, లేదా టీచర్‌ను అడిగి రంగులనిచ్చే ఇతర మొక్కల జాబితాను తయారుచేయండి.



## ఆకులతో ఆకారాలు

ఆకులను అలంకరణ కోసం వాడతామని తెలుసుకున్నారు కదా! అయితే ఆకులతో రకరకాలైన ఆకారాలు కూడా చేయవచ్చు. రాబర్ట్ పాఠశాలలో రాలిన ఆకులన్నింటినీ సేకరించాడు. వాటిని తెల్లకాగితం మీద అతికించి బొమ్మను చేశాడు. రాబర్ట్ చేసిన ఆకారాన్ని చూసి మిగతా పిల్లలంతా మెచ్చుకున్నారు. రాబర్ట్ ఆకులతో చేసిన ఆకారాలు చూద్దామా!





మీరుకూడా ఆకులు సేకరించండి. రకరకాల జంతువులు, పక్షుల ఆకారాలు తయారుచేయండి. వాటిని అందరికీ చూపండి. గోడపత్రికలో ప్రదర్శించండి.





తెలంగాణ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA




## ఆకులతో ఆటలు

రాబర్ట్ గాలిపువ్వుతో ఆడుకోవడం హారిక చూసింది. ఏ దుకాణంలో కొన్నావని అడిగింది. నేనే తయారు చేశాను అన్నాడు రాబర్ట్. నాకు కూడా నేర్పించు అని అడిగింది హారిక. గాలి పువ్వును రాబర్ట్ ఎలా తయారు చేశాడో చూద్దాం!


1) ఎండిన తాటి ఆకును తీసుకొని చేతి వేలంత పొడవు ఉండేటట్లు కత్తిరించాలి.



2) తుంచిన తాటి ఆకుకు ఒక ముల్లును లేదా చిన్న మేకును గుచ్చాలి.



3) ముల్లు లేదా చిన్న మేకు గుచ్చిన తాటి ఆకును ఒక చొప్పబెండుకు లేదా బెరడు మెత్తగా ఉండే కట్టెకు గుచ్చాలి.



4) ఇలా తాటాకుతో తయారు చేసిన గాలి పువ్వుతో పరుగెత్తితే, అది గిరగిరా తిరుగుతుంది.



ఆకులతో ఇంకా ఏయే ఆటవస్తువులు చేయవచ్చో మీ మిత్రులతో చర్చించి తయారుచేయండి .



### కీలకపదాలు

| | | |
|---|---|---|
| 1. కొనలు | 2. అంచులు | 3. గరుకుదనం |
| 4. నునుపుదనం | 5. లేత ఆకులు | 6. కంపోస్టు గుంత |
| 7. ఎరువు | 8. ముదురు ఆకులు | 9. అలంకరణ |

### మనం నేర్చుకున్నవి

- ఆకులు రకరకాలుగా ఉంటాయి. కొన్ని ఆకుల అంచులు నునుపుగా, మరికొన్ని రంపపు అంచుతో ఉంటాయి. కొన్ని ఆకుల కొనలు మొనదేలి, మరికొన్ని గుండ్రంగాను ఉంటాయి.
- సాధారణంగా చిగురుటాకులు లేత ఎరుపు రంగులో, ముదురు ఆకులు ఆకుపచ్చ రంగులో, రాలిపోయే ఆకులు పసుపు రంగులో ఉంటాయి.
- కరివేపాకు, కొత్తిమీర, పాలకూర, తోటకూర వంటి ఆకుకూరలు తినడం ఆరోగ్యానికి ఎంతో మేలు. ఆకుకూరలను వండే ముందు శుభ్రంగా కడగాలి.
- అరటి, మామిడి వంటి ఆకులను అలంకరణకు వాడతారు. గోరింటాకును చేతులకు పెట్టుకుంటారు.
- రాలిన చెట్ల ఆకులను కాల్చకుండా, కంపోస్టు గుంతలో వేసి మట్టితో కప్పాలి.

SCERT TELANGANA






## ఇవి చేయండి

### విషయావగాహన

1. రంపపుటంచుతో ఉన్న కొన్ని ఆకుల పేర్లు రాయండి.

2. తామర, మందార ఆకుల మధ్య గల పోలికలు, భేదాలు రాయండి.



3. ఆహారంగా ఉపయోగించే నాలుగు రకాల ఆకులకు ఉదాహరణలివ్వండి.

4. కింది పట్టికలో కొన్ని ఆకుల పేర్లు ఉన్నాయి. వాటిని గుర్తించండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| కొ | త్తి | మీ | ర | వే | పా |
| చిం | తా | కు | గూ | తో | ల |
| పు | దీ | నా | గోం | ట | కూ |
| వే | ప | మెం | తి | కూ | ర |
| బ | చ్చ | లి | అ | ర | టి |
| మా | మి | డి | తు | ల | సి |

- వీటిలో వేటిని వాసన ద్వారా గుర్తించవచ్చు?
- అలంకరణకోసం వేటిని వాడతారు?

5. మీకు తెలిసిన కొన్ని ఆకుల పేర్లు రాసి, అవి ఎందుకు ఉపయోగపడతాయో రాయండి.

6. రాలిన ఆకులను ఏం చేయాలి?




SCERT TELANGANA




## బొమ్మలు గీయండి. రంగులు వేయండి.

1. మీకు నచ్చిన రెండు ఆకుల బొమ్మలు గీసి, వాటి పేర్లు రాయండి.

2. కింద ఇచ్చిన బొమ్మలు గీయండి. రంగులు వేయండి.







## సమాచార నైపుణ్యాలు - ప్రాజెక్టు పని

1. మీ స్నేహితుల ఇళ్లల్లో గత రెండు రోజులుగా ఏయే ఆకులను ఆహారపదార్థాలుగా వండారో వివరాలు సేకరించండి. పట్టికలో నమోదు చేయండి.

| క్ర.సం. | స్నేహితుని పేరు | ఆకు కూరపేరు | వండిన పదార్థం |
|---|---|---|---|
| | | | |

- ఎంతమంది ఇళ్ళల్లో ఆకుకూరలను వండారు?
- ఎక్కువమంది ఇళ్లల్లో ఏ ఆకుకూరలతో ఆహార పదార్థాలు వండారు?

2. ఆకులతో వివిధ ఆకారాలు తయారుచేయండి. చార్టుమీద అతికించండి. తరగతిలో ప్రదర్శించండి.

3. కొన్ని ఆకులను సేకరించి, నోటుపుస్తకంలో వారంరోజులు ఉంచండి. చార్టుమీద అతికించి తరగతిగదిలో ప్రదర్శించండి.

SCERT TELANGANA







## చేసి చూడండి - ఏం జరిగిందో చెప్పండి.

1. మందారపు ఆకులను నూరి ఎడమ చేతికి, గోరింటాకును నూరి కుడిచేతికి పెట్టుకోండి. రెండు గంటల తర్వాత చూడండి. ఏం జరిగిందో చెప్పండి.
2. ఏదైనా ఒక ఆకును పదిహేను రోజులు పాతనోటు పుస్తకంలో ఉంచండి. ఎలాంటి మార్పులు కనిపించాయో రాయండి.
3. పరిసరాలలో లభించే ఆకులను వేడినీళ్లలో వేయండి. కొద్దిసేపటి తర్వాత తీసి చూడండి. ఎలాంటి మార్పులు గమనించారు?



## ప్రశంస

1. మీ తరగతిలో ఆకులతో ఎవరు బాగా బొమ్మలు తయారుచేశారు? ఏయే బొమ్మలు తయారు చేశారు? అవి బాగున్నాయని మీకు ఎందుకు అనిపించింది?
2. మీ ఇంట్లో / బడిలో ఆకులు రాలినప్పుడు మీరు ఏం చేస్తారు?



## ప్రశ్నించడం

1. నీరజ వాళ్లింటికి హరిణి వచ్చింది. వాళ్లింట్లో రకరకాల మొక్కల ఆకులను చూసింది. కొన్ని ఆకులను చూసి ఆశ్చర్యపోయింది. వాటి గురించి నీరజను అడిగింది. హరిణి ఏ ఏ ప్రశ్నలు అడిగి ఉంటుంది. ఆ ప్రశ్నలు రాయండి. నీరజ ఏం జవాబులు చెప్పి ఉంటుంది?



## నేనివి చేయగలను



| | | |
|---|---|---|
| 1. | ఆకులను వర్గీకరించగలను. (రకాన్ని బట్టి వేరు చేయగలను) | ఔను / కాదు |
| 2. | ఆకుల ఉపయోగాలు వివరించగలను. | ఔను / కాదు |
| 3. | రకరకాల ఆకుల బొమ్మలు గీయగలను. | ఔను / కాదు |
| 4. | ఆకులకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి, పట్టికలో రాయగలను. | ఔను / కాదు |
| 5. | ఆకుకూరలు తినడం ఆరోగ్యానికి మంచిది. రోజూ ఆకుకూరలు తింటాను. | ఔను / కాదు |
| 6. | ఆకులను గురించి తెలుసుకొనుటకు ప్రశ్నలు అడగగలను. | ఔను / కాదు |





SCERT TELANGANA

# 7. మనం ఏమేమి తింటాం!





రవి రెండు రోజులుగా బడికి రాలేదు. ఆ రోజే బడికి వచ్చాడు. మధ్యాహ్న భోజన సమయంలో రవి దగ్గరకు రాము, మేరి, రోజా వచ్చారు.

**రోజా** : రవీ! రెండు రోజులనుంచి బడికి ఎందుకు రాలేదు?

**రవి** : మా మామయ్య పెళ్లికి నల్గొండకు వెళ్లాం. అందుకే రాలేదు.

**మేరి** : మీ మామయ్య పెళ్లికి వెళ్ళావా! పెళ్లి బాగా జరిగిందా?

**రవి** : ఓ! చాలా బాగా జరిగింది. పెళ్లిలో ఉదయం, మధ్యాహ్నం, రాత్రి రకరకాల వంటలు చేశారు.



**రాము** : పెళ్లిలో ఏమేమి తిన్నావు?

**రవి** : చాలా రకాల వంటలు తిన్నాను.





రవి పెళ్లిలో ఏమేమి తిని ఉంటాడో కింది పట్టికలో రాయండి.

| ఉదయం | మధ్యాహ్నం | సాయంత్రం | రాత్రి |
|---|---|---|---|
| | | | |

పెళ్ళిళ్లలో తినేవన్నీ రోజూ మనం ఇంట్లో తింటామా? తినమా? ఎందువల్ల?

SCERT TELANGANA



మీరు మీ ఇంట్లో రోజూ ఏమి తింటారో కిందిపట్టికలో రాయండి.

| ఉదయం | మధ్యాహ్నం | సాయంత్రం | రాత్రి |
|---|---|---|---|
| | | | |

మీరు ఏమేమి తింటారో రాశారు కదా!

మరి మీ స్నేహితులు ఎప్పుడెప్పుడు ఏమేమి తింటారో తెలుసుకొని కింది పట్టికలో రాయండి.

| స్నేహితుల పేర్లు | ఉదయం | మధ్యాహ్నం | రాత్రి |
|---|---|---|---|
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |

ఎక్కువమంది ప్రతిరోజు ఉదయం తిన్నవి ఏమిటి? అట్లాగే మధ్యాహ్నం, రాత్రి ఏమేమి తిన్నారు?

### మనం ఆహారం ఎందుకు తినాలో తెలుసా?

రవి ఆలస్యంగా నిద్రలేచాడు. గబగబా స్నానంచేసి బడికి వెళ్ళాడు. ఆలస్యం అవుతుందని ఏమీ తినకుండా వెళ్ళాడు. బడిలో రవికి ఏమనిపించి ఉంటుందో చెప్పండి.

మీరెప్పుడైనా ఏమీ తినకుండా బడికి వెళ్ళారా! అప్పుడు మీకేమనిపించింది?

మనం ఎందుకోసం తినాలో తెలుసా? మనం ప్రతిరోజు అనేక పనులు చేస్తూంటాం. నడవడం, ఆడుకోడం, పరుగెత్తడం, నీళ్ళు తేవడం లాంటి అనేక పనులు చేస్తాం. ఈ పనులన్నీ చేయడానికి మనకు శక్తి కావాలి. ఇందుకోసం మనకు ఆహారం అవసరం.



### మనం తినే ఆహారం ఎక్కడి నుంచి వస్తుంది?

మనం తినే ఆహారం ఎక్కడి నుంచి వస్తుందో తెలుసా? మనం ఆహారంగా తినే కూరగాయలు, పండ్లు, దుంపలు వంటివి మొక్కలనుంచి వస్తాయి. అలాగే పాలు, గుడ్లు, మాంసం వంటివి జంతువులనుంచి వస్తాయి.

పక్కపేజీలో చిత్రాలు ఉన్నాయి చూడండి. అవి ఏమిటో చెప్పండి. జంతువులనుంచి వచ్చేవాటికి '◯' చుట్టండి. మొక్కలనుంచి లభించేవాటికి '✓' పెట్టండి.





SCERT TELANGANA



## మొక్కలనుంచి లభించేవి ఏవి? జంతువులనుంచి లభించేవి ఏవి?



SCERT TELANGANA



రవికి వాళ్ల అమ్మ అన్నం పెట్టింది. కోడిగుడ్డు కూర వేసింది. రవి వాళ్ల అమ్మను కోడిగుడ్డుకూర ఎలా చేస్తారని అడిగాడు. కోడిగుడ్డుకూరలో కోడిగుడ్లు, పచ్చిమిరపకాయలు, నూనె, పసుపు, ఉల్లిపాయలు, టమాటా మొదలయినవి వేసి చేస్తారని చెప్పింది. వీటిలో కోడిగుడ్డు కోడి నుంచి వస్తుంది. అట్లాగే పచ్చిమిరపకాయలు, పసుపు, ఉల్లిపాయలు, టమాటాలు మొదలయినవి మొక్కలనుంచి లభిస్తాయి. కింద కొన్ని ఆహారపదార్థాల పేర్లు ఉన్నాయి. అవి వేటినుంచి వచ్చేవాటితో తయారుచేస్తారో కిందిపట్టికలో '✓' పెట్టండి.

| ఆహారపదార్థం | జంతువులనుంచి | మొక్కలనుంచి | రెండింటినుంచి |
|---|---|---|---|
| అన్నం | | ✓ | |
| చికెన్ బిర్యాని | | | ✓ |
| పప్పు | | | |
| సాంబారు | | | |
| ఆమ్లెట్ | | | |
| కాకరకాయ కూర | | | |
| ఆలుగడ్డ కూర | | | |
| నెయ్యి | | | |
| కేకు | | | |
| బ్రెడ్ | | | |
| పెరుగు | | | |
| పాలు | | | |
| పెరుగు పచ్చడి | | | |
| ఆవకాయ/పచ్చడి/తొక్కు | | | |
| చేపల పులుసు | | | |
| కోడికూర | | | |


SCERT TELANGANA



## మనమెందుకు ఆహారాన్ని వండి తింటాం?



ఆహారం ఎక్కడినుంచి వస్తుందో తెలుసుకున్నారు కదా! వండి తినే ఆహారం ఏదో, వండకుండా తినే ఆహారం ఏదో తెలుసుకుందాం.



మేరీ సాయంత్రం బడినుంచి ఇంటికి వచ్చింది. మేరీతో పాటు ఆమె స్నేహితులు రోజా, రవి, రాము కూడా వచ్చారు. తినడానికి ఏమైనా ఉన్నాయా అని వాళ్ల అమ్మను మేరీ అడిగింది. అల్మారాలో ఉన్నాయి, వెళ్ళి మీకు నచ్చినవి తీసుకొని తినండి అని చెప్పింది. అల్మారాలో మేరీ ఏమేమి చూసి ఉంటుంది? ఏమేమి తిని ఉంటుందో ఊహించండి. కింది పట్టికలో రాయండి.

| చూసినవి | తిన్నవి | ఇష్టమైనవి |
|---|---|---|
| | | |



మనం రోజూ అన్నం, పప్పు, కూర, శనగపప్పు, పాలు, వేరుశనగ ఇలా రకరకాల ఆహార పదార్థాలు తింటూంటాం. వాటిలో వండి తినేవి, వండకుండా తినేవి ఉంటాయి కదా!

మీరు తినే వాటిలో వండి తినేవి, వండకుండా తినేవి ఏవో కింది పట్టికలో రాయండి.

| వండి తినేవి | వండకుండా తినేవి | వండి లేదా వండకుండా తినేవి |
|---|---|---|
| | | |





కొన్ని ఆహారపదార్థాలను వండి తింటాం. మరికొన్నింటిని వండకుండా తినవచ్చు. ఇలా కొన్ని ఆహార పదార్థాలను వండిన తరువాతే ఎందుకు తినాలో తెలుసా? ఆలోచించండి.

వండడంవల్ల ఆహారం రుచిగా ఉంటుంది. సులభంగా జీర్ణమవుతుంది. వండకుండా తింటే కొన్ని జీర్ణం కావు. ఆహారపదార్థాలను ఉడికించి తినాలి. కాని ఎక్కువగా ఉడికించకూడదు. ఎక్కువగా ఉడికించడం వల్ల అందులోని పోషకపదార్థాలు నశించిపోతాయి.



## వేటిలో వండుతారు?

అన్నం వండాలన్నా, పప్పు, కూర ఇలా ఏవి చేయాలన్నా వంటపాత్రలు కావాలి. ఆహారం వండడానికి మీ ఇంట్లో ఏయే వంట పాత్రలు ఉన్నాయి?

కింది చిత్రం చూడండి. ఈ చిత్రంలో రకరకాల వంటపాత్రలు దాగి ఉన్నాయి. చిత్రంలో చుక్క ఉన్న భాగాన్ని మీకు ఇష్టమైన రంగుతో నింపండి. రంగు నింపిన తరువాత ఏమేమి పాత్రలు కనిపించాయో చెప్పండి.



ఏయే వంటపాత్రలు కనిపించాయి? వాటి పేర్లు చెప్పండి. వాటితో ఏమేమి చేస్తారు?







SCERT TELANGANA



ఇలాంటి వంటపాత్రలే మీ ఇంట్లో కూడా చాలా ఉంటాయి. వాటి పేర్లు కింది పట్టికలో రాయండి.

| వంటపాత్ర పేరు | దేనికి ఉపయోగిస్తారు. |
| --- | --- |
| | |




కింది చిత్రాలలో వంటపాత్రలను గుర్తించండి. వీటిని ఉపయోగించి ఏమేమి వండుతారు? వాటి గురించి తెలుసుకొని చెప్పండి.









SCERT TELANGANA



## అన్నీ ఒకేలా వండుతారా?

నిఖిల్ వంట ఇంట్లోకి వెళ్లాడు. నాన్న వంకాయ ముక్కలు తరుగుతున్నాడు. తరిగిన ముక్కలను నీళ్లున్న గిన్నెలో వేస్తున్నాడు. 'వంకాయ ముక్కలతో ఏం వండుతున్నావు? నాన్నా!' అని నిఖిల్ అడిగాడు. వంకాయ కూర చేస్తానని నాన్న చెప్పాడు. నిఖిల్ కూడా టమాటాలు, పచ్చిమిరప కాయలు తీసి ఇచ్చాడు. వాటిని కడగమని వాళ్ల నాన్న చెప్పాడు. నిఖిల్ కడిగి తెచ్చాడు. టమాటాలు, మిరపకాయలు, కొత్తిమీర అన్నింటినీ చిన్న చిన్న ముక్కలుగా తరిగాడు. ఆ తర్వాత వంకాయ కూర వండాడు. నిఖిల్ వాళ్ళ నాన్న వంకాయ కూర ఎలా వండాడో ఆలోచించండి.

వంకాయ కూరను ఎవరెవరి ఇండ్లలో ఎలా వండుతారు? తెలుసుకొని చెప్పండి.

అన్ని ఆహార పదార్థాలను ఒకేలాగ వండరు. రకరకాల ఆహార పదార్థాలు వండే విధానం వేరువేరుగా ఉంటుంది. కింది ఆహార పదార్థాలను చూడండి. వీటిని ఎలా వండుతారో తెలుసుకొని చెప్పండి.











అన్నం, పప్పు వంటి ఆహార పదార్థాలను ఉడకబెడతారు. బజ్జీలు, సమోసాలు మొదలయిన వాటిని నూనెలో వేయిస్తారు. మొక్కజొన్న కంకులు, రొట్టెలు, మాంసం మొదలయిన వాటిని నిప్పులమీద కాలుస్తారు. ఇడ్లీలను ఆవిరి మీద ఉడికిస్తారు. మామిడికాయ, పెరుగుపచ్చడి వంటివాటిని వేడిచేయకుండానే కలిపి తయారు చేస్తారు. ఇలా రకరకాల ఆహార పదార్థాలను వివిధ పద్ధతుల్లో వండుతారు. మీ ఇంట్లో వేటిని ఎలా వండుతారో తెలుసుకొని చెప్పండి.

SCERT TELANGANA

